RNI TELTEL 2024/90138

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు




హైదరాబాద్ । మేడ్చల్ । రంగారెడ్డి । మహబూబ్ । కరీంనగర్ । అదిలాబాద్ । మెదక్ । వరంగల్ । ఖమ్మం । నిజామాబాద్ । నల్లగొండ । భద్రాద్రి కొత్తగూడెం

ప్రధాన సంపాదకులు : కురిమిళ్ల చంద్రశేఖర్ గౌడ్

సోమవారం 13 - ఏప్రిల్ - 2026 | సంపుటి : 05 | సంచిక : 0 25 | పేజీలు : 8 | వెల - 5

CIRCULATED IN HYDERABAD | MEDCHAL MALKAJGIRI | RANGAREDDY |KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | YADADRI BHUVANAGIRI | NALGONDA | NIZAMABAD | WARANGAL | MAHABUBABAD | MEDAK | ADILABAD | RANGAREDDY

CHIEF EDITOR: KURIMILLA CHANDRA SHEKAR GOUD

Monday 13 - 04 - 2026 | VALLUM - 5 | ISSUE 0 25 | PAGES - 8 | RS 5 /

## చర్మవ్యాధుల రంగంలో

## నకిలీ వైద్యులు



**వారి చికిత్సలతో రోగులకు ప్రాణసంకటం**

**'ఫేక్'ల ఏరివేతకు దేశవ్యాప్తంగా ఉద్యమం**

**యాంటీ క్వాకరీ కమిటీ చైర్‌పర్సన్ రజిత వెల్లడి**



# 'క్వాంటమ్'తో భవిష్యత్తు భేష్!

**ప్రకృతి విపత్తులకు చక్కని పరిష్కారం**

**అంతుచిక్కని సమస్యలను తీర్చే మార్గం**

**మానవాళి మనుగడకు దివ్యౌషధం**

**రేపు క్వాంటమ్ రిఫరెన్సు ఫెసిలిటీ ప్రారంభం**

**ప్రపంచం ముందుకు స్వదేశీ క్వాంటమ్ కంప్యూటర్**

**గ్లోబల్ లీడర్‌గా అమరావతి క్వాంటమ్ వ్యాలీ**

## 'నా భోజనం తిని.. నాకే ద్రోహం చేస్తావా?'

**సీఎం రేవంత్ రెడ్డిపై ఎంఐఎం ముఖీం ఆగ్రహం**



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమి స్వాధీనం, గెస్ట్‌హౌజ్, అపార్ట్‌మెంట్ కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత, న్యాయవాది ఎంఐఎం ముఖీం స్పందించారు. తన తండ్రి ఎంఐఎం షరీఫ్‌తో కలిసి మాట్లాడిన ముఖీం..

## 'వెట్రి తమిళనాడు సూపర్ యాప్'.. ఏఐతో పాలన అందిస్తాం:



తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, నటుడు విజయ్.. డీఎంకే ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కన్యాకుమారి జిల్లాలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, తమ పార్టీ అధికారంలోకి వస్తే అందించబోయే పాలనా నమూనాను ప్రజల ముందుంచారు. అవినీతికి ఆస్కారం లేకుండా,

## భారత్ తో భయంకరమైన యుద్ధాన్ని ఆపడం పట్ల పాక్ ఇప్పటికీ కృతజ్ఞతలు చెబుతోంది:



భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన పూర్తిస్థాయి యుద్ధాన్ని తాను ఆపడం వల్లే దాదాపు 5 కోట్ల మంది ప్రాణాలు నిలిచాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తాజా 'స్టేట్ ఆఫ్ ది యూనియన్ (రాూఖ 2026)' ప్రసంగంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తూ, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో తన

## రాష్ట్రంలో భానుడు భగ..భగ..



**రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత**

**నిజామాబాద్ జిల్లాలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**జాతీయ రహదారులపై ఎండమావులు**

రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. నిజామాబాద్ జిల్లాలోని పెర్కిట్, భీంగల్, మల్కాపూర్‌లలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటింది. మరో 4రోజుల పాటు ఎండల తీవ్రత ఉంటుందని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్



# 'వర్క్ ఫ్రం హోం పాలిటిక్స్'..

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతున్న తరుణంలో, నటుడు, తమిళగ వెట్రి కజగం(టీవీకే) అధినేత విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ముందుగా ఖరారైన పలు బహిరంగ సభలను ఆయన అకస్మాత్తుగా రద్దు చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయంపై అధికార డీఎంకే 'వర్క్ ఫ్రమ్ హోమ్' రాజకీయమంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రాష్ట్రవ్యాప్తంగా జరగాల్సిన కీలకమైన ర్యాలీలు, సభలను విజయ్ రద్దు చేస్తున్నట్లు టీవీకే వర్గాలు తెలిపాయి. అయితే, ఈ నిర్ణయానికి కచ్చితమైన కారణాలను పార్టీ అధికారికంగా వెల్లడించలేదు. ప్రచార వ్యూహంలో మార్పులు చేయడం లేదా భద్రతాపరమైన అంశాలు దీనికి కారణమై ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విజయ్ నిర్ణయంపై అధికార డీఎంకే పార్టీ వ్యంగ్యంగా స్పందించింది. ఎన్నికల సమయంలో ప్రజల మధ్య ఉండాల్సింది పోయి, ఇలా సభలు రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించింది. విజయ్ క్షేత్రస్థాయిలో తిరగకుండా 'వర్క్ ఫ్రమ్ హోమ్' పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేసింది. మరోవైపు, అధినేత పర్యటనలు ఆగిపోవడంతో టీవీకే కార్యకర్తలు, అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. అయితే, విజయ్ సోషల్ మీడియా, ఇతర డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు చేరువవుతారని పార్టీ నాయకులు చెబుతున్నారు.

డీఎంకే, అన్నాడీఎంకే కూటములకు పోటీగా తమిళనాడులో మూడో ప్రత్యామ్నాయంగా నిలవాలని టీవీకే లక్ష్యంగా పెట్టుకుంది. ఇలాంటి కీలక సమయంలో విజయ్ ప్రచార సభలను రద్దు చేసుకోవడం ఆయన వ్యూహంపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## రాష్ట్రంలో అర్బన్ నక్సల్స్ లేరు



**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు 'అరైవ్ అలైవ్'**

**ప్రజలకు మరింత చేరువగా పోలీస్ వ్యవస్థ: డీజీపీ**

రాష్ట్రంలో అర్బన్ నక్సల్స్ లేరని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. అర్బన్ ప్రాంతాల్లో మావోయిస్టు సానుభూతిపరులు ఉండవచ్చేమో కానీ, సాయుధ నక్సలైట్లు మాత్రం లేరని స్పష్టం చేశారు. మావోయిస్టు గణపతి ఎప్పుడు లొంగిపోతారనే విషయమై తమకు సమాచారం

## బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్ అవుతోందా?..

**ఆసక్తి రేపుతున్న కేటీఆర్ వ్యాఖ్యలు**



## ఇరాన్‌తో శాంతి చర్చలు విఫలం..

**ఇక మిగిలింది కూడా ముగించేస్తా మన్న ట్రంప్**



## తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

# ఫీనిక్స్ ఫౌండేషన్ సేవలు అమూల్యమైనవి

**వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి**

**ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్**

**హైదరాబాద్‌లో ఉచితంగా కాటరాక్ట్ శస్త్రచికిత్సలు**

**పారిశుధ్య సిబ్బందికి త్వరలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కలెక్టర్**



**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:-** ఫీనిక్స్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అమూల్యమైనవని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జీడబ్ల్యూఎంసీ సహకారంతో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే, మేయర్, హనుమకొండ జిల్లా కలెక్టర్,బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సంయుక్తంగా ప్రారంభించారు.

అనంతరం సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వారి సేవలు అమూల్యమైనవని, ప్రజల ఆరోగ్యంతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని తెలిపారు. కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు కార్మికులకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. సామాజిక సేవా సంస్థలు, దాతలు ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఫీనిక్స్ ఫౌండేషన్ పేద, మధ్యతరగతి వర్గాలకు ఉచిత కాటరాక్ట్ శస్త్రచికిత్సలు అందించడం అభినందనీయమన్నారు. అవసరమైన రోగులను గుర్తించి, వారి కోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసి 200 పడకల సౌకర్యం కలిగిన శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రెండు రోజులపాటు చికిత్సలు అందించి, రోగులను సురక్షితంగా తిరిగి వారి ఇళ్లకు చేర్చే వరకు బాధ్యత తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. పారిశుధ్య సిబ్బందిలో ఎవరికి కాటరాక్ట్ శస్త్రచికిత్స అవసరమో గుర్తించి, వారికి సేవలు అందించాలని కోరారు.అదేవిధంగా సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్)లో భాగంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని మేయర్ ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో "మహాప్రస్థానం" పేరుతో స్మశానవాటికను అభివృద్ధి చేసిన ఫౌండేషన్, వరంగల్ నగరంలో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఇందుకు కార్పొరేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బందికి నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మేయర్ సూచన మేరకు ఈ ఉచిత నేత్ర శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. గతంలో మెడికవర్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో రూ.8 వేల విలువైన పరీక్షలను ఉచితంగా అందించామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఫీనిక్స్ ఫౌండేషన్ సహకారంతో కాటరాక్ట్ శస్త్రచికిత్సలు అందిస్తున్నామని, త్వరలో నగరంలోని ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యంతో చర్చించి పారిశుధ్య సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్‌లు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, ఫీనిక్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అవినాష్, శంకర కంటి ఆసుపత్రి మేనేజర్ బాలరాజు, సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి, ఎం.హెచ్.ఓ డా. రాజేష్, హెచ్.ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామశీనుంచి స్టేట్ టాపర్‌గా వెలిగిన హాసిని



**సిరోలు, ఏప్రిల్ 12 సూర్య న్యూస్** మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ఆకోజు శ్రీనివాస్ అనిత దంపతుల కుమార్తె ఆకోజు హాసిని విద్యా రంగంలో అరుదైన ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంక్ సాధించి అందరి ప్రశంసలు అందుకున్న హాసిని, తన ప్రతిభను మరోసారి నిరూపిస్తూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 991 మార్కులు సాధించింది. వరుస విజయాలతో విద్యార్థుల్లో ఆమె ప్రత్యేక గుర్తింపు పొందింది.గ్రామీణ నేపథ్యానికి చెందిన సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన హాసిని సాధించిన ఈ విజయాలు ఆమె కృషి, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచాయి. చిన్న గ్రామం నుంచి రాష్ట్ర స్థాయిలో రాణించడం ద్వారా ఉప్పరగూడెం గ్రామానికి, మహబూబాబాద్ జిల్లాకు, మొత్తం తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చింది.హాసిని విజయంలో ఆమె తల్లిదండ్రుల పాత్ర కీలకమైంది. తమ కుమార్తె విద్యాభివృద్ధి కోసం వారు చేసిన త్యాగాలు, నిరంతర ప్రోత్సాహం ఈ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయి. గ్రామస్థులు వారి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, "ఇలాంటి తల్లిదండ్రులే ఇలాంటి ప్రతిభావంతులను తీర్చిదిద్దుతారు" అని ప్రశంసిస్తున్నారు.హాసిని విజయంపై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తూ ఆశీర్వదించారు. "గ్రామం నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన హాసిని విజయం యువతకు ఆదర్శం" అని పలువురు అభిప్రాయపడ్డారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని ఆమె మరోసారి నిరూపించింది.

## రాజా పూర్ లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

**చోద్యం చూస్తున్న రహదారి అధికారులు**

**అరికట్టకపోతే ఆందోళనలు తప్పవు**

**- రాజాపూర్ సర్పంచ్ కావలి రామకృష్ణ**

**జడ్చర్ల ఏప్రిల్ 12 సూర్య న్యూస్,** రాజాపూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నందున నిత్యం ఏదో ఓ చోట రోడ్డు ప్రమాదం సంభవవిస్తూ క్షతగాత్రులుగా మారుతున్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోలు పంపు ముందు గల జాతీయ రహదారిపై ట్రాక్టర్ మలుపుతిరుగుతుండగా ఓ స్కార్పియో కారు సడెన్ బ్రేకు వేసింది. దీంతో వెనుకాలే వస్తున్న ఓ మారుతి డిజైర్ కారు స్కార్పియోను ఢీకొంది. దీంతో డిజైర్ కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలో కారు యజమానులు మాట్లాడుతూ రాజాపూర్ మండల కేంద్రంలోని కేశవరెడ్డి స్కూల్ ముందు గల జాతీయ రహదారిపై డివైడర్ ఓపెన్ చేయడం వల్ల తాము సబ్ రోడ్డు గుండా కాకుండా మెయిన్ రోడ్డుగుండా వచ్చామని ఇది కేవలం జాతీయ రహదారి అధికారుల తప్పిదమేనని వారి కారణంగానే ప్రమాదం జరిగిన్నట్లు బాధితులు పేర్కొన్నారు. గత ఇరవై రోజుల క్రిందట జరిగిన శ్రీరామనవమి రోజున రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కప్పెరి నారాయణ రెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఓ వాహనం ఢీకొనడంతో కాలు విరిగి ఇసుపత్రి పాలయ్యాడు. అంతకుముందు నవాబ్ పేట్ మండలానికి చెందిన ఓ వ్యక్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల జాతీయ రహదారిపై వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న క్రమంలో జాతీయ రహదారి అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.



## రహదారి అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు..

**రాజాపూర్ గ్రామ సర్పంచ్ కావలి రామకృష్ణ**



రాజాపూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి బ్రిడ్జి పనులను సంబంధిత అధికారులు, రహదారి సూపర్వైజర్, సిబ్బంది పర్యవేక్షించడం లేదు. ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోతూ, క్షతగాత్రులుగా మారుతున్నా వారిలో చలనం రావడం లేదు. మండల కేంద్రంలో సూచిక బోర్డులు, సిగ్నల్ లైట్లు, హైమాస్ట్ లైట్లు, స్టాపర్లు ఏర్పాటు చేయాలి. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ట్రాఫిక్ జామ్ అయినచో క్లియర్ చేసేందుకు సిబ్బంది కూడా సక్రమంగా లేరు. అధికారులు స్పందించకుండా ఇలాగే పనులను కొనసాగిస్తే సబ్ రోడ్డుగుండా వాహనాలను వెళ్లనివ్వం. ఎప్పటిలాగే జాతీయరహదారిపై వెళ్లాలి. సంబంధిత గుత్తేదారు. సంబంధిత అధికారులు, పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుని రాజాపూర్ మండల కేంద్రంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. లేని యెడల ప్రజలు రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సి వస్తుంది. **రాజాపూర్ గ్రామ సర్పంచ్ కావలి రామకృష్ణ**

## ఇంటర్ పరీక్ష ఫలితాలలో టాప్ బైపీసీలో గురుకుల, ఎంపీసీలో శ్రీకాంతి జూనియర్ కళాశాల

**సిహెచ్ రచనకు బైపిసి 992 మార్కులు**

**బి.మనస్విని ఎంపీసీ 990 మార్కులు**





**కొండమల్లేపల్లి ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** ఆదివారం వెలుబడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సిహెచ్ రచనకు బైపిసి లో 992 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందగా, ఇదే కళాశాల చెందిన విద్యార్థి ఎంపీసీ గ్రూపులో బి స్వాతి 983 మార్కులు సాధించారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల శ్రీ కాంతి జూనియర్ కళాశాల విద్యార్థి ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీ గ్రూపులో బి.మనస్విని 990 మార్కులు సాధించి టాప్ స్థానం తగ్గించుకున్నారు. ఇదే శ్రీక్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు సెకండ్ ఇయర్ లో కే కుమార్ విద్యార్థి బైపిసి లో 904/1000 మార్కులు పొందగా మొదటి సంవత్సరం ఫలితాలలోటి సౌమ్య సిఇసి ఫస్టియర్ 440/500',ఎన్ శ్రావణి బైపీసీ ఫస్ట్ ఇయర్ 402/440',ఈ నందిని ఎంపీసీ ఫస్టియర్ 412/470 మార్కులు పొందారు . జ్యోతిరావు పూలే బీసీ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం ఫలితాలలో మట్టపల్లి తేజ ఎంపీసీ గ్రూపులో 465/470 మార్కులు సాధించారు.ఇదే కళాశాలకు చెందిన జంపాల భవాని సైతం ఎంపీసీ గ్రూప్లో 465/470 టాప్ మార్కులు సాధించారు. బైపీసీ గ్రూపులో మొదటి సంవత్సరం విద్యార్థి నూనె లహరి 428/440 టాప్ మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీ గ్రూపులో రామావత్ ఇందు 463/500 మార్కులు సాధించి టాప్ లో నిలిచారు. ఇదే కళాశాల కు చెందిన ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో అంజలాపురం అనుష్క939/1000 సాధించి అందరి ఆశీస్సులు పొందారు. శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలకు చెందిన కళాశాల ప్రిన్సిపల్ దుండిగల్ అశోక్ ఆ కళాశాలలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థిని బి.మనస్విని, కుమార్, సౌమ్య, నందిని, శ్రావణి విద్యార్థులను అభినందించి వారికి మెమొంటో ఇచ్చి స్వీట్లు ఇచ్చి అభినందించారు.





## ఐపీఈ ఫలితాల్లో హసన్పర్తి తెలంగాణా రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ ప్రభంజనం

**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 12 సూర్య:-** హసన్పర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ లో మార్కుల ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో వి. దీప్తి,ఏ. వర్ష, పి సిరి చందన 470 మార్కులకు గాను 468 మార్కులు, బైపీసీలో పి.శ్రీహర్షిత 438,యం. హేమ బిందు 437, ఎం ఇ సి లో కనిష్క 486,డి. అమూల్య 485, టి. లక్ష్మి సాయి 484 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను కె.సహశ్రీ,యం.తేస్విజ, ఆర్.సంతోషిని 993,కె.అనూష 992, బైపీసీలో యుండి సుబియాలి 992, బి. వెన్నెల,వి.జయంతి 990,యం ఇ సీ లో వి.సంకీర్తన 978, సిహెచ్ నందిని 977 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె.ఇందుమతి ఆధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.

## మరోసారి విజయ దుందుభి మ్రోగించిన హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల











**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:-** హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ర్యాంకుల కళాశాలగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే "కాలేజ్ ఆఫ్ ఎక్సిలెన్స్" అవార్డును సైతం సొంతం చేసుకున్న హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల తన ఘనమైన సంప్రదాయాన్ని మరోసారి చాటుకుంది. గతంలో అనేక పర్యాయాలు రాష్ట్ర స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్న చరిత్ర కలిగిన ఈ కళాశాల ఆదివారం రోజు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లోనూ అప్రతిహత విజయంతో దూసుకుపోయింది. కార్పోరేట్ విద్యా సంస్థలను తట్టుకొని దాటి పేద విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతూ జిల్లాలోనే అత్యధిక ఉత్తీర్ణత శాతంతో ప్రభంజనం సృష్టించింది. ఈ ఏడాది ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బైపీసీ(ఇం.మీ) విభాగంలో కళాశాల విద్యార్థి యం.ఆదిత్య 1000 మార్కులకు గాను 993 మార్కులతో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశాడు.ఇదే విభాగంలో ఎం. చరణ్య 982,జి. చైతన్య 969, పి. సత్య 940 మార్కులతో తమ సత్తా చాటారు.యంపీసీ(ఇం.మీ)విభాగంలో సిహెచ్. సాత్విక 977, వి.రాహుల్ 967, టి.సాహితి 956, శ్రీవర్ష 933, సీఈసీ (ఇం.మీ)విభాగంలో కె. రష్మిత సింగ్ 892, యంపీసీ ప్రథమ సం. 470 మార్కులకు గాను 443 మార్కులతో అగ్రస్థానంలో నిలిచి అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాల గర్వపడేలా చేశారు.రాష్ట్ర స్థాయి ర్యాంకుల పరంపరను కొనసాగిస్తున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సునీత, కళాశాల అభివృద్ధి కమిటీ బాధ్యులు చకిలం రాజేశ్వర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లభించే నాణ్యమైన గుణాత్మక విద్యపై నమ్మకాన్ని పెంచుతూ,ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దుతున్న అధ్యాపక బృంద కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరి ప్రసాద్, సరిత, శ్రీనివాస్, సుమలత, డా. పద్మారాణి, సాయి ప్రసాద్, సైదులా సాహెబ్, డి. వెంకట కృష్ణ, ఎస్. శివ శంకర్, డా.ఆర్. విజయ్ కుమార్, డా.ఏ.సత్యనారాయణ మూర్తి, రవి ప్రకాష్ తదితరులు పాల్గొని విద్యార్థులతో విజయానందాన్ని పంచుకున్నారు.

## మండుటెండలో మానవత్వానికి మద్దతు

**పాదచారులకు చల్లని ఉపశమనం అందించే సేవలు**



**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:-** ప్రతియేడు మాదిరిగానే ఈ వేసవిలో కూడా కిషన్‌పురలోని ఎమ్మెల్యే ఇంటి ముందు చలివేంద్రం ఏర్పాటు చేసి, ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించారు.ఈ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తండ్రి నాయిని నరేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు నాయిని అమరేందర్ రెడ్డి,,ప్రవీణ్,కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఎస్పీ డా. శబరీష్

**డోర్నకల్, ఏప్రిల్ 12 సూర్య న్యూస్:-** రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "ఎరైవ్ ఏలైవ్ 2026" కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమగ్ర చర్యలు తీసుకోవడం అత్యవసరమని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టనున్నామని, ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు.ప్రతి సంవత్సరం నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించేందుకు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, అప్రమత్తత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని చెప్పారు.డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్‌లోడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

**కార్యక్రమాల వివరాలు:**

ఏప్రిల్ 13 (సోమవారం): గ్రామాల్లో కమిటీల ఏర్పాటు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

ఏప్రిల్ 14 (మంగళవారం): అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ, బ్లాక్ స్పాట్స్ గుర్తింపుఏప్రిల్ 15 (బుధవారం): పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన, డ్రైవర్లకు సదస్సులు ఏప్రిల్ 16 (గురువారం): ఆటో డ్రైవర్లపై అవగాహన, లైసెన్స్ తనిఖీలుఏప్రిల్ 17 (శుక్రవారం): ప్రమాద సమయంలో ప్రథమ చికిత్సపై శిక్షణ ఏప్రిల్ 18 (శనివారం): ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానాలు, అవగాహన జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలకు ప్రజలు, యువత, వాహనదారులు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరారు.



# కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 12 సూర్య న్యూస్:-** ప్రజల రక్షణ, సమస్యల పరిష్కారం, భద్రత కొరకు పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ భవనాన్ని మల్టీ జోన్-1 ఐ.జి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి ఎ.సి.పి. కిరణ్ కుమార్, ఇతర పోలీసు అధికారులతో కలిసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ ప్రజల రక్షణకు, భద్రతకు, సమస్యల పరిష్కారానికి, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు మరింత చేరువలో మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని, ప్రజారక్షణలో సాంకేతికతను వినియోగించి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీ కిరణ్ కుమార్ తాండూర్ సిఐ దేవయ్య కన్నెపల్లి ఎస్సై భాస్కరరావు. కన్నెపల్లి సర్పంచ్ గడ్డల జయలక్ష్మి గొల్లగట్టు సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజరై డ్రైవర్లకు కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్యుడి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు చట్టం ఒకటేనని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించవలసిందేనని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రహదారి సౌకర్యాలు పెరుగుతున్నాయని, తదనగుణంగా వాహనాల వినియోగం పెరుగుతుందని, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు. ఒక రహదారి ప్రమాదం ఒక కుటుంబం మొత్తాన్ని రోడ్డుపై పడేస్తుందని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. గతంలో కంటే వాహనాల సంఖ్య పెరిగిందని, ఇప్పుడు వాహనాలను మరింత జాగ్రత్తగా నడపవలసిన అవసరం ఉందని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా, సక్రమంగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని, పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయకూడదని, వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితులలో మొబైల్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. వాహనాలు రహదారికి ఎడమవైపు నుండి వెళ్లాలని, ఎట్టి పరిస్థితులలో ముందు వెళు_న్న వాహనాలను ఎడమవైపు నుండి ఓవర్ టేక్ చేయకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. తదనంతరం రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు భీమా చెక్కులు అందజేశారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని దుర్గామాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అంతకుముందు రామగుండంలోని జ్యోతి గెస్ట్ హౌస్ కు చేరుకున్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ను జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ డీసీసీ డాక్టర్ సెల్ చైర్మన్‌గా డా. కిరణ్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



**డోర్నకల్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:-** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) డాక్టర్ సెల్ చైర్మన్‌గా డాక్టర్ కిరణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ నాయకత్వం విశ్వాసంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా తనకు ఈ కీలక పదవిని కల్పించినందుకు డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్ర నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా నాయక్‌లకు డా. కిరణ్ నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డా. జాటోత్ రామచంద్ర నాయక్, డా. భూక్య మురళి నాయక్, భూక్య ఉమా నాయక్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వైద్య రంగానికి చెందిన వృత్తి నిపుణులను కాంగ్రెస్ పార్టీలో మరింతగా చేర్చే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో సి ఓ ఈ బెల్లంపల్లి ప్రభంజనం




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 12 సూర్య న్యూస్:-** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్స్ బెల్లంపల్లి ఇంటర్మీడియట్ ఫలితాలలో విజయకేతనం సాధించారని గౌరవ ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ గారు సంతోషం వ్యక్తం చేశారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ 1000 మార్కులకు గాను కొదురుపాక మన్వీత్ 987 మార్కులు సాధించారు. మైలారపు విశ్వతేజ 984 మార్కులు, దౌనే ఆదర్శ్ 983 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసి 1000 మార్కులకు గానుమార్కులు ఇప్ప శ్రీరామ్ 980 మార్కులు సాధించారు. జాదవ్ పృథ్వీరాజ్ నాయక్ 977 ,దుర్గం శివరాం 976, మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ 470 మార్కులకు గాను గాంధార్ల అక్షయ్ 467 మార్కులు సాధించారు, బోర్కూటి కౌశిక్ 466, పెరుగువార్ సృజన్ 465 మార్కులుసాధించారు,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి లో 440 మార్కులకు గాను కొంపల్లి రాకేష్ 431 మార్కులు సాధించారు, శ్రీరామ రక్షిత్ చారి 429, గడ్డం వశీకర్ 425, మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ గారు విద్యార్థులను అభినందించారు అదేవిధంగా మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో 100% ఫలితాలు సాధించడం పట్ల డి సి ఓ రమాకల్యాణి మేడం గారు జె డ్ ఓ గిరిజ మేడం విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను చరవాణి ద్వారా అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## అసంపూర్తిగా వేసిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలి



**వలిగొండ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** వలిగొండ నుండి కాటేపల్లి వరకు ఇటీవల నిర్మించిన డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా పులిగిల్ల గ్రామంలొ అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, ప్రమాదకరంగా రోడ్డు పక్కనే ఉన్న బావుల వద్ద రక్షణ గోడల నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామీ అన్నారు. ఆదివారం పులిగిల్ల గ్రామంలొ సీపీయం ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడుతూ వలిగొండ నుండి కాటేపల్లి వరకు నిర్మాణం చేసిన బీటీ రోడ్డు పనులు పులిగిల్ల గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయాయని వెంటనే మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో రోడ్డు పక్కన మూడుచోట్ల ప్రమాదకరమైన బావులు ఉన్నాయని రోడ్డును నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ కాని, ప్రభుత్వ అధికారులు కాని ఈ బావుల చుట్టూ రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలని డిమాండ్ చేశారు. రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన నరసింహ, వేముల నాగరాజు, వరికుప్పల యాదయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి, వేముల ఆనంద్, వడ్డెమాని మధు, ఈర్ల కిష్టయ్య,వేముల నరసింహ,మారబోయిన కిష్టయ్య, వరికుప్పల వెంకటయ్య,వేముల నర్సింగరావు,వరికుప్పల యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆలయాలను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



**వేములవాడ టౌన్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:-** వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కుటుంబ సమేతంగా ఆలయాలను దర్శించుకున్నారు. ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో వెలసిన శ్రీ గోవిందరాజుల స్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ ఛైర్మన్ పుట్టినరోజు సందర్భంగా పలువురు కౌన్సిలర్లు, నాయకులు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తన జన్మదినం వేళ దైవ దర్శనం చేసుకోవడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు???




## వడదెబ్బ బారి.. కూలి కార్మికుడి మృతి.

### బంచరాయితండలో విషాదం

### .ఆకస్మిక అస్వస్థతతో ప్రాణాలు కోల్పోయిన సతీష్.

### నిరుపేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో.



**డోర్నకల్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బానోత్ సతీష్ (తండ్రి బిక్కు) అనే వ్యవసాయ కూలి వడదెబ్బకు గురై మృతి చెందాడు. ఈ సంఘటన ఏప్రిల్ 11 రాత్రి సుమారు 11 గంటల సమయంలో జరిగింది.సతీష్ ప్రతిరోజూ కూలి పనులు చేసి తన కుటుంబాన్ని పోషించేవాడు. శనివారం కూడా సాధారణంగానే పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. అయితే రాత్రి సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురై వాంతులు, విరోచనాలతో బాధపడుతూ పరిస్థితి విషమించడంతో ప్రాణాలు కోల్పోయినట్లు గ్రామస్తులు తెలిపారు. తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ఈ ఘటన జరిగి ఉండొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. మృతుడికి భార్య అనితతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబం పూర్తిగా కూలి పనులపైనే ఆధారపడి జీవనం సాగిస్తోంది. స్వంత భూమి లేకుండా అతి దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్న ఈ కుటుంబానికి సరైన నివాస గృహం కూడా లేకపోవడం గమనార్హం. ఇక మరింత కలచివేసే విషయం ఏమిటంటే, సతీష్ పెద్ద కుమార్తె సోరియాసిస్ అనే దీర్ఘకాలిక చర్మవ్యాధితో బాధపడుతోంది. ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారాయి. ఈ ఘటనతో బంచరాయితండలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు, పెద్దలు ప్రభుత్వాన్ని తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం, గృహ వసతి, పిల్లల విద్యకు మద్దతు, అలాగే కుమార్తెకు అవసరమైన వైద్య చికిత్స అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "ఒకే ఆదారం కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి" అని గ్రామస్తులు భావోద్వేగంతో కోరుతున్నారు.

## ఇంటర్ ఫలితాలలో వలిగొండ విద్యార్థుల ప్రతిభ



**వలిగొండ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** ఆదివారం వెలువడిన ఇంటర్ ప్రాథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గంజి సరస్వతి ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ లొ 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించారు. మండల పరిధిలోని లోతుకుంటే మాడల్ కళాశాల విద్యార్థులు ఎస్ కే మున్నీర్ పాష ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గానను 988 మార్కులు సాధించాడు. లిఖిత కామిని ద్వితీయ సంవత్సరం బైపీసి లొ 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, విప్, బీర్ల, ఐలయ్య



**ఆలేరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్** ఆలేరు మండల కేంద్రంలోని గొలనుకొండ కొల్లూరు మందన పెల్లి ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంటాల దగ్గర రిబ్బన్ కటింగ్ చేసి, కొబ్బరికాయలు కొట్టి, ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తేమశాతం లేకుండా సరైన స్థాయిలో ఉంచి తీసుకురావాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతు ఖాతాల్లో డబ్బులు వరి తగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులు సంక్షేమ కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి , తాసిల్దార్ ఆంజనేయులు,టి,పిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్,ఏఎంసీ, డైరెక్టర్లు విట్టల్ నాయక్, సర్పంచులు కంతి మహేందర్, సిరిపంగి రేణుక, తదితరులు పాల్గొన్నారు,

## చలివేంద్రం ఏర్పాటు



**వలిగొండ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల దాహార్తిని తీర్చడానికి చీరిక దేవేందర్ రెడ్డి, చీరిక ఉపేందర్ రెడ్డి ల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చిత్తాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీసరి వెంకటరెడ్డి అన్నారు. మార్కెట్ కు వచ్చే రైతులు చలివేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్నం స్వామి, మాజీ సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, కందడి సోమిరెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, కీసరి ఉప్పల్ రెడ్డి, కొంతం నవీన్, అరూరి వెంకటయ్య, ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, శంకర్ రెడ్డి, ఎల్లయ్య, మచ్చగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పేరుతో వల.. రూ.1.5 కోట్ల కట్నం డీల్.. చివరికి కటకటాల్లోకి!

మ్యాట్రిమోనీ వెబ్‌సైట్‌లో పరిచయమై, తాను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగినని నమ్మించి ఓ యువతి కుటుంబాన్ని మోసం చేయబోయిన వ్యక్తి కటకటాల పాలయ్యాడు. పెళ్లి పేరుతో రూ. 1.5 కోట్ల కట్నం డిమాండ్ చేసి, నిశ్చితార్థం కూడా చేసుకున్న ఈ కేటుగాడి బండారం ప్రీ-వెడ్డింగ్ షూట్ పేరుతో జరిగిన వేధింపులతో బయటపడింది. ఈ ఘటన హైదరాబాద్‌లో వెలుగుచూసింది.

# బి.పి.మండల్... అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవ శిఖరం

**హైదరాబాద్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** మన దేశ సామాజిక చరిత్రను మండల్ కమిషన్‌కు ముందు, మండల్ కమిషన్ తర్వాత అని రెండుగా చెప్పొచ్చు. ఆధిపత్య అహంకారానికి, అణచివేతకు గురైన వెనుకబడిన తరగతులకు (బి.సి) రాజ్యాంగబద్ధమైన గుర్తింపును, గౌరవాన్ని అందించిన మహనీయుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బీపీ మండల్). ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, కోట్లాది మంది బీసీల, సమసమాజ నిర్మాణం కాంక్షించే వారి ఆశలకు ప్రతిరూపం. నా దృష్టిలో ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయ పోరాటానికి ఆయనే అసలైన క్రాంతిరేఖ. అధికారం, సంపద ఉన్నవారు సాధారణంగా వ్యవస్థలో ఎప్పటికీ మార్పు కంక్షించరు. కానీ బి.పి. మండల్ ఇందుకు భిన్నం. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో 1918 ఆగస్టు 25న ఒక జమిందారీ కుటుంబంలో జన్మించిన ఆయన జీవితాన్ని ఆయన కోరుకున్న విధంగా విలాసవంతంగా గడిపేయవచ్చు. కానీ సమాజంలో నెలకొన్న అసమానతలను చూసి కలత చెందాడు. సంస్కరణలను ఆకాంక్షించాడు. అధికారం కొందరి చేతుల్లోనే ఎందుకు ఉండాలి? అన్న ప్రశ్న ఆయనలో సామాజిక స్పృహను రగిల్చింది. రామ్ మనోహర్ లోహియా వంటి సోషలిస్ట్ దిగ్గజాల ఆలోచనలు ఆయనను ప్రభావితం చేయడంతో, తన జీవితాన్ని అట్టడుగు వర్గాల సాధికారతకు అంకితం చేశారు.బీపీ మండల్ బీహార్ రాజకీయాల్లో మండల్ ఒక చెరగని ముద్ర వేశారు. కేవలం 30 నుంచి 50 రోజుల పాటే సీఎంగా ఉన్నప్పటికీ, ఒక వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత పీఠాన్ని అధిరోహించగలడని దేశంలోని బలహీనవర్గాల ( బీసీ) ప్రజలకు చైతన్య సంకేతాన్ని పంపారు. బీహార్‌కు ఆయన మొట్టమొదటి బీసీ ముఖ్యమంత్రి. ఆ కొద్ది కాలంలోనే ఆయన చూపిన తెగువ, పరిపాలనా దక్షత అప్పటి రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి. దేశాన్ని అటువైపు టర్న్ అయ్యేలా చేశాయి. అధికారం కోసం కాకుండా, ఆ అధికారాన్ని సామాజిక మార్పు కోసం ఎలా వాడాలో ఆయన ఆచరించి చూపిన మార్గదర్శి. సమాజంలో బీసీలు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి.. ముఖ్యమంత్రి పీఠాన్ని సైతం వదులుకున్న వెనుకబడిన వర్గాల పక్షపాతి. 1978లో జనతా ప్రభుత్వం నియమించిన రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు అధ్యక్షుడిగా బి.పి. మండల్ బాధ్యతలు చేపట్టడం దేశ చరిత్రలో ఓ కీలక ఘట్టం. ఆయన దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి, బీసీల స్థితిగతులను అధ్యయనం చేశారు. దేశ జనాభాలో 52 శాతం ఉన్న ఓబీసీలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో కేవలం నామమాత్రపు ప్రాతినిధ్యం కూడా లేకపోవడం ఆయనను కలిచివేసింది. ఆయన సమర్పించిన నివేదికలో 27% రిజర్వేషన్లు కల్పించాలని చేసిన సిఫార్సు కేవలం కొన్ని ఉద్యోగాల కోసం కాదు. అది అధికారంలో వాటా కోసం, సమానత్వంలో భాగస్వామ్యం కోసం. 1990లో వి.పి. సింగ్ ప్రభుత్వం ఈ నివేదికను అమలు చేసినప్పుడు దేశం అట్టుడికిపోయింది. అగ్రవర్ణాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పటికీ, మండల్ గారి సిఫార్సులు వెనుకబడిన తరగతుల యువతలో ఒక కొత్త చైతన్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. బి.పి. మండల్ తన నివేదికతో ఒక నిశ్శబ్ద విప్లవానికి పునాది వేశారు. నేడు మనం చూస్తున్న లాలూ ప్రసాద్ యాదవ్, ములాయం సింగ్ యాదవ్ వంటి నాయకుల ఎదుగుదల మండల్ ఆలోచనల ఫలితమే. నేటికీ విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలు రాణిస్తున్నారంటే దానికి మూల కారణం మండల్ కమిషన్ నివేదికే. ఆ పరంపరలోనే బీసీలు ఉద్యోగ, విద్య అవకాశాల్లో కొంత మేర ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ఇక, సామాజిక న్యాయం కోసం ఆయన వేసిన బాటలో నడవడమే కాకుండా బీసీలు విద్యా ఉద్యోగ చట్ట సభల్లో ఆర్థిక రంగంలో తమ న్యాయమైన వాటా పొందినప్పుడే బీ.పీ. మండల్ కి మనమిచ్చే అసలైన నివాళి.



**వ్యాసకర్త**
**డా. కేతూరి వెంకటేష్**
**టీపీసీసీ ఓబీసీ కన్వీనర్**

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**రఘునాథ్ పల్లి ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** రఘునాథ్ పల్లి మండలం బాంజీపేట గ్రామంలో అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి విగ్రహాన్ని ఆవిష్కరించిన , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్టేషన్ఘన్పూర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అభ్యున్నత కోసం,అట్టడుగు వర్గాల కోసం పోరాటం చేసిన మహానుభావుడు రాజ్యాంగ స్ఫూర్తి దాత అంటరానితనం , అమునుషం, అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉన్నది విగ్రహాన్ని ఏర్పాటుచేసిన బాంజీపేట గ్రామ ప్రజలకు అందరికీ కృతజ్ఞతలు అని అన్నారు, ఈ కార్యక్రమంలో విగ్రహ దాత మోత్కూరి రామ శంకర్రావు పంతులు,రఘునాథ్ పల్లి,ఎస్సై నరేష్ సీఐ ఎడవెల్లి, శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ విగ్రహ,విరాళ దాతలు, లోక్కుంట్ల ఆంజనేయులు,ఎమ్మార్పీఎస్ నాయకులు చాడ, మల్లేశం , గ్రామ సర్పంచ్ గవిన్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ లు చాట్ల శ్రీనివాస్, గౌరిగే రవి తదితరులు పాల్గొన్నారు.

# భాషిత విజయఢంకా : ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో సంచలనం







**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఐడిపియల్ క్రాస్ రోడ్స్ లోని భాషిత జూనియర్ కళాశాల రికార్డు స్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించింది. విద్యా రంగంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, స్థాపించిన తొలి ఏడాదే అనుభవజ్ఞులైన సంస్థలకు దీటుగా విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. అంకితభావంతో కూడిన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణే ఈ విజయానికి నాంది అని కళాశాల నిరూపించింది.

**రాష్ట్ర స్థాయి మార్కులతో మెరిసిన టాపర్స్..** ఎం.పి.సి విభాగంలో ప్రియ కేతన సాయి, ఎం. హన్విక్ 464/470 మార్కులతో స్టేట్ టాపర్లుగా నిలవగా, శిల్పిత హిమాని (463), షేక్ దియా (462), అను మేఘన రెడ్డి (461), చార్విక్ (461) అత్యుత్తమ మార్కులు సాధించారు. బై.పి.సి విభాగంలోనూ దీపికా రాజ్ (433/440), విజయ్ చౌదరి (431), బాలాజీ (428) మార్కులతో తమ మేధస్సును చాటుకున్నారు.

**యాజమాన్యం హర్షం – తల్లిదండ్రులకు సత్కారం..**

ఈ చారిత్రాత్మక విజయం సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఛైర్మన్ డాక్టర్ దాయక సత్యనారాయణ, కరస్పాండెంట్ తాటిచర్ల శైలజ, డైరెక్టర్ టి. హేమలత పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తూ, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని కొనియాడారు. ముఖ్యంగా, స్టేట్ ర్యాంకులు సాధించిన టాపర్స్ యొక్క తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం వేదికపైకి ఆహ్వానించి, వారిని ఘనంగా సత్కరించింది. తమ పిల్లల విజయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో విలువైనదని యాజమాన్యం ఈ సందర్భంగా పేర్కొంది.

**ఉజ్వల భవిష్యత్తుకు బాటలు..** కేవలం అకడమిక్ మార్కులే కాకుండా ఐఐటీ–జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దడమే భాషిత లక్ష్యమని డైరెక్టర్ టి. హేమలత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సాహాన్ని జరుపుకున్నారు.




## ఇంటర్ ఫలితాలలో విఆర్ కళాశాల రాష్ట్రస్థాయిలో ర్యాంకులు



**ఆలేరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** ఆదివారం వెలవడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక విఆర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవాసం చేసుకుని ఆలేరుఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలిపారని కళాశాల ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప సంతోషం వ్యక్తం చేశారు. కార్పొరేట్ కళాశాలకు తిట్టుగా మార్కులు సాధించిన వారిలో, సెకండ్ ఇయర్ ఎం,పీసీలో బైరీ అక్షిత 99/100, బిరుదు శృతి, 988/100, బైపీసీలో పర్రే ప్రణీత, 984/100. కొయ్యలకారి మేఘన 979/100 సీసీ లో లోచారం సాత్విక, 959/1000, అలాగే ఫస్ట్ ఇయర్లో ఎంపీసీలో చిట్టోజు సాయి ప్రసన్న 463/470, అరిషియా తుభసు మ్, 461/470 బైపీసీలో సాధించారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన భాగ్యరధి విద్యార్థులు




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో భాగ్యరధి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బి.అస్మిత 468 /500, బైపిసి గ్రూప్ జి.విష్ణు తేజ 433/440, ఎంఈసి గ్రూపులో బి.శ్రీ లక్ష్మి 491/500, సి ఈ సి గ్రూపులో అమ్రిన్ బేగం 485/500, మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసి గ్రూపులో అవేజ్ 993/1000, ఎంపీసీ గ్రూపులో అమృత్ మరియు శివం ప్రసాద్ 982/1000, సి ఈ సి గ్రూపులో శ్రావణి 981/1000, ఎం ఇ సి గ్రూపులో సానియా బేగం 979/1000 అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్.వెంకటరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో సాధారణ మార్కులు సాధించి ఇంటర్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఆర్థికంగా, విద్యాపరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరంలో ఉచిత విద్యను అందిస్తామని డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్ తెలిపారు. అలాగే ఇంటర్ లోనే కాకుండా జేఈఈ మెయిన్స్, నీట్, ఎప్సెట్ లో మంచి ర్యాంకులను సాధించిన వారికి నగదు బహుమతి అందిస్తామని డైరెక్టర్ కె.రామకృష్ణ తెలిపారు. అలాగే జీ.రమేష్ బాబు మాట్లాడుతూ విద్యతోపాటు క్రమశిక్షణకు మా విద్యార్థులు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తారని దీనికి సహకరించిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ సముదాయాల్లో షాపుల వేలం అమ్మకాలను ఆపాలి : సిపిఎం





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాల్లో ఉన్న షాపుల వేలం అమ్మకాలను ఆపాలని దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్ని బ్లాకులలో నివాసితులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం దుండి గల్ గండిమైసమ్మ మండల కార్యదర్శి బొడిగె లింగస్వామి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో నిర్మించిన 16 డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో 992 వాణిజ్య సముదా యాలను వేలం పద్ధతిలో విక్రయించడానికి ఈ నెల 15వ తారీకు నుండి 17వ తారీకు వరకు కీసర మల్కాజ్గిరి ఆర్డిఓ కార్యాలయాల్లో బహిరంగ వేలం నిర్వహించుటకు ప్రభుత్వం పూనుకుందని ఇదే జరిగితే డబుల్ బెడ్ రూమ్ కాలనీ ల్లో నివాసం ఉంటున్న ప్రజలపై భారం పడుతుందని ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఇప్పటికే కనీస వసతులు సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతా ఉంటే సమస్యలు పరిష్కరించకపోగా ప్రభుత్వం ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి షాపుల వేలం అమ్మడానికి పూను కుందని, ఈ అమ్మకాలను డబుల్ బెడ్ రూమ్ వాసులు పూర్తిగా వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం మాత్రం వేలం అమ్మకాలకు సిద్ధపడిందని. ఈ వేలం పాటలను వ్యతిరేకిస్తూ ఆర్డీవో కార్యాలయాల్లో జరిగే బహిరంగ వేలాన్ని అడ్డుకోవాలని, లేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో నివసించే ప్రజలపై భారం పడుతుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి బహిరంగ వేలాన్ని ఆపి డబుల్ బెడ్ రూమ్ కాలనీ అసోసియేషన్లకు షాపులు అప్ప చెప్పాలని. అసంపూ ర్ణంగా ఉన్న పనులకు మరమ్మత్తు లకు డబుల్ బెడ్ రూమ్ కాలనీలా అభివృద్ధి కి బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రజలపై భారాన్ని నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పసుల అంజయ్య, వీరమల్లు జగదీష్, బ్లాక్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కె.ఎం పాండు మెమోరియల్ గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కళాశాలలో ఐదు గ్రూపుల్లో అత్యధిక మార్కులు

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ లోని కె.ఎం పాండు మెమోరియల్ గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కళాశాల ఐ పి ఈ మార్చ్ 2025– 26 సంవత్సరంలో ఐదు గ్రూపుల్లో అత్యధిక మార్కులు తో ఉత్తీర్ణులు రెండో సంవత్సరంలో ఎం పి హెచ్ డబ్ల్యు జి భాగ్యశ్రీ 981/1,000 మార్కులతో కళాశాల టాపర్ గా నిలిచారు. అలానే ఎం ఎల్ టి కె పూజిత 970/1,000 మార్కులతో రెండవ స్థానంలో ఉన్నారు. మొదటి సంవత్సరంలో ఎస్ వరలక్ష్మి 493/500 మార్కులు ఫార్మా టెక్నాలజీ, పి వాణి జయరాం 480/500 ఫార్మా టెక్నాలజీ, ఎం మహేష్ 477/500 ఎలక్ట్రికల్ టెక్నీషియన్. మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను, మెరుగైన ఫలితాలను తెచ్చినందుకు అధ్యాపకుల బృందాన్ని ప్రిన్సిపల్ షేక్ మైమన్ అభినందించారు.

# ఇంటర్ పాసైన విద్యార్థులకు రూ.1లక్ష వరకు స్కాలర్ షిప్

**హైదరాబాద్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్షిప్ ప్రోగ్రాం కింద వివిధ కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులు ఆన్ లైన్ లో నేర్చుకునేందుకు రూ.1లక్ష వరకు కోర్సు ఫీజులో రాయితీ ఇస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ అడప వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో




పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఇంటర్ మార్క్స్ గ్రేడింగ్ ఆధారంగా రూ.1లక్ష వరకు స్కాలర్ షిప్ కు ఎంపిక చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ స్కాలర్ షిప్ ప్రోగ్రాం కొరకు అభ్యర్థులు ఆన్ లైన్ వెబ్ సైట్ ఒఒఒ.అఫఅశీఱఖ్రీంఎఅశ్రీశ్రీఖఒఎవఎ.అఅ ద్వారా ఈనెల 25వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు సెల్: 9505800047కోరారు.

# నేటి నుంచే అరైవ్-అలైవ్-2026.

### ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం.
### రోడ్డు భద్రతపై ఎస్సై క్రాంతి కిరణ్ పిలుపు
### గ్రామాల్లో ప్రత్యేక రోడ్డు సేఫ్టీ కమిటీల ఏర్పాటు

:ప్రమాదాలు జరిగినప్పుడు విలపించడం కంటే జరగకుండా జాగ్రత్త పడటమే విజ్ఞత అని కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు ఈ నెల 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న అరైవ్ అలైవ్ -2026 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎస్సై పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలోని రోడ్డు పరిస్థితులపై వాహనదారులను హెచ్చరించారు. కేసముద్రం మండలంలోని గ్రామీణ మార్గాలు ఎక్కువగా ఉంటాయి. రోడ్లు సరిగా లేకపోవడంతో పాటు, ఆకస్మికంగా రోడ్లపైకి జంతువులు వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో అతివేగం ప్రాణాంతకంగా మారుతుంది. వాహనదారులు తమ వేగాన్ని నియంత్రించుకోవడంతో తమ ప్రాణాలను రక్షించుకున్న వారవుతారని ఎస్సై సూచించారు.

పోలీసుల లక్ష్యం – మీ క్షేమం... చట్టం మిమ్మల్ని శిక్షించకముందే, ప్రమాదం మిమ్మల్ని హెచ్చరించకముందే మేల్కొందాం అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుండెలకు హత్తుకోవాలని ఎస్సై కోరారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం అనేది పోలీసుల కోసం కాదని, మీ కోసం ఇంట్లో ఎదురుచూసే మీ కుటుంబ సభ్యుల కోసమని పిలుపునిచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.. వారోత్సవాల నేపథ్యంలో నేటి నుండి కేసముద్రం మండల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు ఎస్సై తెలిపారు. అదేవిదంగా నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

**గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ కమిటీల ఏర్పాటు...**

కేసముద్రం మండలంలోని 26 గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ కమిటీనీ ఏర్పాటు చేశామని ఎస్సై తెలిపారు. ఈ కమిటీలో సర్పంచ్, ఉపసర్పంచ్ తో పాటుగా విద్యావంతులైన యువకులను 8 మందితో కూడిన కమిటీ ఉంటుందని పేర్కొన్నారు. వీరు ఆయా గ్రామాల్లో ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహనదారులకు సూచనలు చేస్తారని ఎస్సై తెలిపారు.




## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ఆరు సర్కిల్లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి శ్రీధర్ బాబు కి అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**హైదరాబాద్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** కుత్బుల్లాపూర్ జోన్లో ఉన్నటువంటి ఆరు సర్కిల్లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంతర్గత రోడ్లు పార్కులు, పారిశుద్ధ నిర్వహణ, చెరువుల పునరుద్ధరణ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ జంక్షన్లో ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర వివరాలు తో పాటు హెచ్ఎండబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని పలు కాలనీలకు నీటి సరఫరాలో అంతరాయం రాకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన అంశాలపై మంత్రి కి పూర్తిస్థాయి వివరాలు అందజేశారు. అదేవిధంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారిచేత ఆమోదించబడిన సుమారు 200 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంజూరైన ప్రస్తుతం ఈ పనులు టెండర్ ప్రక్రియలో నిలిచిపోవడం జరిగిందని, టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి ఈ పనులన్నీ వీలైనంత తొందరలో ప్రారంభించి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విన్నవించారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందిస్తూ శాఖల వారీగా చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి సైబరాబాద్ కార్పొరేషన్ కమిషనర్ సృజన తో మాట్లాడిన మంత్రి ఆ పనులను తొందరలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జిమ్మీ దేవేందర్, బుచ్చిరెడ్డి ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం బ్యారేజ్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి.

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పరిధిలోని మెడిగడ్డ, అన్నారం,సుందిళ్ల పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనులు వేగవంతం చేసేందుకు గాను నీటిపారుదల రంగ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహ్రా కన్వీనర్ గా ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశమయి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షలు నిర్వహిస్తుందన్నారు. అవసరమైతే స్వయంగా తాను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమావేశాల్లో పాల్గొని పురోగతిని సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు.

అంతేగాకుండా ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారి నియమించ నున్నట్లు ఆయన తెలిపారు.పునరుద్ధరణ పనులు వేగవంతం చేసేందుకు గాను సంబంధిత అధికారులతో ఆదివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,నీటిపారుదల శాఖా సలహాదారుడు ఆదిత్య దాస్ నాథ్,జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్,టన్నెల్ నిపుణులు పరిక్షిత్ మెహ్రా,ఇ. ఎన్.సి లు రమేష్ బాబు,శ్రీనివాస్ లతో పాటు సి.డబ్ల్యూ. పి.ఆర్.ఎస్ ఆదనపు డైరెక్టర్ సెల్వా బాలన్ తదితరులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీఞూూ), విజిలెన్స్ కమిషన్ వంటి చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ మూడు నిర్మాణాల్లో సమస్యలు ఒకే విధంగా ఉన్నాయన్నారు.ఖూ×ూ మరమ్మతుల పూర్తి ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను కీలకంగా పరిగణించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నిర్దేశిత గడువులోనే అన్నారం, సుందిళ్ల పనులు పూర్తవుతాయని, అదే సమయంలో మేడిగడ్డను కొంత భాగన్నీ పూర్తి చేయగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



ముంబైలకు కొత్త డిజైన్ల బాధ్యతను

ప్రభుత్వం ఇప్పటికే డిజైన్ కన్సల్టెంట్‌గా ూాఖీ≡ ఇండియాను ఎంపిక చేసి, ×ఌ ముంబైతో సంయుక్తంగా పని చేయాలని నిర్ణయించిందన్నారు. డిజైన్ బృందం రాత్రింబగళ్లు పనిచేసి వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.డిజైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, డిజైన్ సిద్ధమైన వెంటనే సెంట్రల్ వాటర్ కమిషన్ (జఔజ)కు ఆమోదం కోసం పంపాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

సెక్రటరీ పరిక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపులో ఉండాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కన్సల్టెంట్లకు ఆయన సూచించారు.డిజైన్ ప్రక్రియకు సంబంధించిన భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. అవసరమైన అన్ని పరీక్షలు, డేటా అత్యవసర ప్రాధాన్యంతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

అత్యధిక ప్రాధాన్యం పుణెలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా సంస్థ (జబ్రూ=ూ),ఈ పరీక్షలు, అధ్యయనాల బాధ్యత వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ సంస్థ,కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యున్నత ప్రాధాన్యంగా పరిగణించాలన్నారు.ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కేంద్ర జల కమిషన్‌తో సమన్వయం చేసి అవసరమైన అనుమతులు పొందాలని ఆయన సూచించారు. జబ్రూ=ూ సిబ్బంది 45 రోజుల పరీక్షల కాలంలో నిరంతరం ప్రాజెక్ట్ స్థలాల్లో ఉండాలని ఆదేశించారు.

**ఏజెన్సీలకు శిబిరాల పునఃప్రారంభం ఆదేశం**ఎల్ & టీ సహా అమలు సంస్థలు తమ క్యాంపులు, మెస్ సదుపాయాలు, లాజిస్టిక్స్‌ను తక్షణమే పునరుద్ధరించాలని ఆయన చెప్పారు. ఇంజినీర్లు, టెక్నీషియన్లు, రిగ్ ఆపరేటర్లకు వసతి, ఆహార సమస్యలు రాకుండా చూడాలని ఆయన సూచించారు.

ఇసుక తొలగింపు, ఙూ= (భూభౌతిక) పరీక్షలు, సైట్ సిద్ధం పనులు అన్ని ఏజెన్సీల పూర్తి సహకారంతో నిర్వహించబడతాయన్నారు. డిజైనర్లు, జబ్రూ=ూ, శాఖ ఇంజినీర్లు, ఏజెన్సీ ప్రతినిధులు కలిసి అన్ని పరీక్షలను ప్రత్యక్షంగా వీక్షించాలని, ప్రతి అంశాన్ని సక్రమంగా నమోదు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## కుత్బుల్లాపూర్‌లో మహాత్మా జ్యోతిబా పూలేకు ఘన నివాళి భారీ బహిరంగ సభ విజయవంతం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలోని బహిరంగ మైదానంలో మహాత్మా జ్యోతిబా ఫూలేకు ఘన నివాళులర్పిస్తూ ఒక భారీ, స్ఫూర్తిదాయకమైన బహిరంగ సభ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, యువత, సామాజిక కార్యకర్తలు, కమ్యూనిటీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై, సభను చారిత్రాత్మకంగా మార్చారు. ఈ సభకు గౌరవ ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు హాజరుకావడం కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ సందర్భంగా ఆయన చేసిన శక్తివంతమైన ప్రసంగం సభికులను ఆలోచింపజేసింది. మహాత్మా జ్యోతిబా ఫూలే చూపిన సామాజిక సమానత్వం, న్యాయం, సాధికారత మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. భీమ్ రాజ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుల చైతన్యవంతమైన నాయకత్వంలో, మాలా మహానాడు నాయకత్వం సహకారంతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నిర్వాహకుల అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ, దృఢ నిబద్ధత సభ విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. సభలో పాల్గొన్న యువత, సామాజిక నాయకులు ఐక్యత, సౌభ్రాతృత్వం, సామాజిక చైతన్యానికి బలమైన సందేశాన్ని ఇచ్చారు. మహాత్మా జ్యోతిబా ఫూలే వారసత్వాన్ని స్మరించుకోవడమే కాకుండా, సామాజిక పరివర్తన దిశగా కృషి చేయాలనే సామూహిక సంకల్పాన్ని ఈ సభ మరింత బలపరిచింది.



# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు.



### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ఈసారి ఎన్నడూలేని విధంగా వైభవంగా నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ వేడుకలను ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా, సామాజిక న్యాయానికి నాంది పలికేలా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. ఈ నెల 14న జరగబోయే జయంతి వేడుకల ఏర్పాట్లను ఈరోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతాలను ఆదివారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని "ఇందిరమ్మ రాజ్యం"లో సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమం అనే మూడు సూత్రాల ఆధారంగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో 135వ అంబేద్కర్ జయంతిని చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అంబేద్కర్ వాదులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు,ఉద్యోగులు యువత పెద్ద సంఖ్యలో ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు విచ్చేసి నివాళులు అర్పించనున్న నేపథ్యంలో, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు మంత్రి వివరించారు. ఈ జయంతి వేడుకలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రానున్నందున అందుకు తగ్గ ఏర్పాటు, మొబైల్ టాయిలెట్స్, ప్రత్యేక శానిటేషన్ బృందాలు, అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు, పార్కింగ్‌కు విస్తృత స్థలాల కేటాయింపు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, సీసీ కెమెరాలతో భద్రతా పర్యవేక్షణ వంటి అన్ని అంశాల్లో సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రభుత్వం అదనంగా పలు చర్యలు చేపడుతోందన్నారు.. అంబేద్కర్ జీవిత విశేషాలు, భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, విద్యార్థులు, యువత కోసం 125 అడుగుల వద్ద సాంస్కృతిక, చైతన్య కార్యక్రమాలు,అలాగే అన్ని జిల్లాలో కూడా జయంతి వేడుకలు నిర్వహణ ఘనంగా నిర్వహించేలా తగిన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.అనంతరం మంత్రి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలందరూ సౌకర్యవంతంగా పాల్గొనేలా ప్రతి అంశంలో నాణ్యత, సమయపాలన పాటించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో "ఇందిరమ్మ రాజ్యం"లో అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి, సమాన అవకాశాల కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారి ప్రీతం, ఎస్సీ అభివృద్ధి శాఖ ఎడి అధికారులు సి. శ్రీధర్, వీసీ అండ్ ఎండీ హనుమంత్ నాయక్, జేడి శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి, రామారావు, జయంతి ఉత్సవాల కమిటీ కో-చైర్మన్లు దొమ్మాటి సుదర్శన్ బాబు, మహేందర్, అనిల్, రోజారాణి, గంటా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో చారిత్రాత్మకంగా నిర్వహించి సామాజిక న్యాయం పట్ల ప్రభుత్వ నిబద్ధతను చాటిచెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు.



## ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్ పై నిరాపరణ ఆరోపణలను ఖండిస్తున్నాం : బీసీ పొలిటికల్ ఫ్రంట్

**సిటీ బ్యూరో ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** అబ్కారీ శాఖలో జరుగుతున్న తంతాంగాన్ని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది. నిన్న మొన్న కమీషనర్ హరి కిరణ్ దూషణ వల్ల మనస్తాపానికి చెందిన అంటూ ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్న నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి అసత్య ఆరోపణలు సరినవి కావని బీసీ పొలిటికల్ ఫ్రంట్ సభ్యులు కట్టించారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ దుర్గయ్య గౌడ్, కన్వీనర్లు అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్, బీసీ జన సైన్యం అధ్యక్షుడు సింగం నగేష్ గౌడ్ లతో కలిసి బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్, అగ్ర కులానికి చెందిన సోమిరెడ్డి బహుజనధికారి హరి కిరణ్ పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. సోమిరెడ్డి తన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో అనేక ఆరోపణన లు కోకొల్లలు, తన 30 ఏండ్ల సర్వీసులో తాను తన క్రింది స్థాయిలో ఎంతో మందిని ఇబ్బందులకు గురిచేసారు అన్నారు. ఆ ప్రాంతంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణాలు ఎవరు? ఇప్పటికీ దానిమీద విచారణ ఎందుకు జరపలేదు. ఎవరు బాధ్యులు తేల్చకపోవడం వెనుక ఉన్న సూత్రధారులు పాత్రధారులు ఎవరు ? బిసి,ఎస్సీ, ఎస్టీ కులాలకు అండగా నిలుస్తున్నందుకే ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ పై అగ్రకుల అధికారులు కుట్రలకు తెర లేపారని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్ ఆరోపించారు. నిజాయితీగా పని చేస్తూ ఎక్సైజ్ ఆదాయం పెంచడంలో, గౌడ జాతి ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో కమీషనర్ గా హరికిరణ్ కృషి మరువలేనిదన్నారు. ఇటీవల ఎక్సైజ్ కానిస్టేబుల్, ఇతర ఉద్యోగుల బదిలీల్లో నిజాయితీగా వ్యవహరించడం అగ్రకులాలకు కంటగింపుగా మారిందని అన్నారు. వారి ఆగడాలు, వారి సిఫారసులను పక్కన పెట్టినందుకే నేడు అందరూ ఒక్కటై కమిషనర్ పై ఆరోపణలకు దిగారని చెప్పారు. ఉత్తరాదికి చెందిన సోమేశ్ కుమార్, అకుల్ సబర్వాల్ లను అడ్డుపెట్టుకొని గీత వృత్తిపై దాడులు జరిపించిన వందలాది కల్లుగీత సొసైటీలను రద్దు చేసి కల్లుగీత కార్మికులను జైలు పాలు చేసిన బిఆర్ఎస్ పార్టీనీ మరువబోమన్నారు. ప్రస్తుతం వీరే హరికిరణ్ ను ఆంధ్ర వ్యక్తిగా మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి అసత్య ఆరోపణలు చేస్తున్న సోమిరెడ్డి పై శాఖపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాకు చెందిన 17 లిక్కర్ తయారీ సంస్థలు డిస్టరీలు అగ్రకులవి కావా మరి వాటి పట్ల మీ వైఖరి ఏంటి తెలంగాణలో బహుజన ఆఫీసర్లకు అండగా ఉంటామని చెప్పారు. బహుజన అధికారులపై అగ్రకుల రాజకీయ నాయకులు వివక్ష వివక్షతను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సంబంధిత శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు స్పందించడం లేదు అని, శాఖాపరమైన విచారణ ఎందుకు జరపాలని డిమాండ్ చేశారు.



# పార్టీలు, పదవులు ఏవైనా ప్రజలకు సేవచేయడం ముఖ్యం.





## ఎంపీ ఈటల రాజేందర్.

మల్కాజిగిరి పార్లమెంట్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఎమ్మెల్యే,ఎంపీ నిధులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూపార్టీలు ఏవైనా కావచ్చు కానీ.. ఎమ్మెల్యే, ఎంపీ, కార్పొరేటర్లుగా గెలిచిన తర్వాత ప్రజలకు సేవ చేసే కర్తవ్యమే ఉంటుంది తప్ప, వేరే పని చేసే ఆస్కారం ఉండదు. అంతిమ తీర్పరులు ప్రజలే కాబట్టి.. ఇవాళ రాఘవేంద్ర కాలనీలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే నిధులు తెచ్చి ఇచ్చిన, ఎంపీగా నేను నిధులు తెచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా, మున్సిపాలిటీ ఇచ్చినా.. మీరు (ప్రజలు) కట్టిన పన్నులకు మేము కాపలాదారులము మాత్రమే.“మేమే ఇస్తున్నాం, మేమే ఇస్తున్నాం“ అని అనుకోవడానికి లేదు. మీ డబ్బులకు మేము కాపలాగా ఉంటూ ఇంత పని చేయిస్తాము తప్ప అంతకన్నా ఏమీ లేదు. ఎవరికి అవకాశం ఉంటే వారు చేస్తారు.ఈ కమ్యూనిటీ హాల్ కోసం మేము ఇచ్చిన నిధులకు, మీరు మరిన్ని పైసలు తోడు వేసి కట్టారు. ప్రభుత్వం చేసే పనికి తోడుగా మీ కాలనీ పెద్దలు అనేక రకాలుగా సపోర్ట్ చేసి, ఇంత గొప్పగా నిర్మాణం చేసుకున్నారు. అన్ని పనులు ప్రభుత్వమే చేసేటటువంటి కెపాసిటీ ఉండదు, చేయలేవు కూడా.కాలనీ అసోసియేషన్లు గాని, గేటెడ్ కమ్యూనిటీలు గాని, మిగతా సంఘాలు గాని, ఇట్లాంటి పెద్దలు వాటికి తోడ్పాటు అందిస్తుంటారు, వారికి ధన్యవాదాలు.లోకల్ సమస్యల గురించి చెప్పారు అభివృద్ధి, ఇది ఒక నిరంతర ప్రక్రియ (జశీత్‌ఱఅబశీబం జూతీశీఎవంం). ఉన్నంతలో వాటిని కూడా త్వరగానే పరిష్కారం చేసుకుందామని మనవి చేస్తూ మరొకసారి అందరికీ శు భాకాంక్షలు.అనంతరం మీడియాతో మాట్లాడుతూఒక మంచి కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే, నిధులతో పాటు, ఎంపీ నిధులతో పాటు, కమ్యూనిటీ వారు తమ సొంత డబ్బులను కూడా కలుపుకొని ఒక సుందరమైన ప్రాపర్టీగా నిర్మించుకున్నారు. ఈ కాలనీ పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఎమ్మెల్యే వివేకానంద నాయకులు భరత్ సింహారెడ్డి,మల్లారెడ్డి గిరివర్ధన్,ఈ కాలనీ పెద్దలు, ప్రజల సమక్షంలో దీనిని అంకితం చేశాము.ఇక్కడ కొన్ని సమస్యలు మా దృష్టికి తెచ్చారు. తప్పకుండా ఎమ్మెల్యే,నేను కలిసి ఉన్నంతలో ఆ సమస్యలను కూడా పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం అయినా, మున్సిపాలిటీ అయినా, కేంద్ర ప్రభుత్వం అయినా అన్ని సమస్యలు పరిష్కరించే అంత కెపాసిటీ ఉండదు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే అవి సాధ్యమవుతాయి. ఇవాళ రాఘవేంద్ర కాలనీలో మేము ప్రభుత్వ పరమైన సపోర్ట్ చేసినప్పటికీ, వారు సొంత డబ్బులతో, ఆసక్తితో ఈ పని చేసుకున్నారు.

**నేను హైదరాబాద్‌లో చూస్తున్నాను**చాలా కాలనీలలో ప్రజలు ఎంత యాక్టివ్ గా ఐక్యంగా ఉంటారో హైదరాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో, వారి కాలనీలను గొప్పగా అభివృద్ధి చేయడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పరంపర, ఈ స్ఫూర్తి ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకుపల్లి తార చంద్రారెడ్డి,జిల్లా కార్యదర్శి, చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి,జిల్లా అధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి,గిరివర్ధన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుచింతల మాణిక్ రెడ్డి,గోపు రమణారెడ్డి,వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, పింగిలి వెంకట్ రెడ్డి,కట్ట కుమార్, రాఘవేంద్ర కాలనీ అధ్యక్షులు బి.వి.నారాయణ ప్రధాన కార్యదర్శి ఎ. ఉమాపతి రావు ఉపాధ్యక్షులు బి.సతీష్ కుమార్,జాయింట్ కార్యదర్శి యం. కోటేశ్వర రావు, ట్రెజర్,యం. శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు, పి.వి. శ్రీనివాస్ కే. ఉపేంద్ర,కాలనీ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**మాదాపూర్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :-** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సత్య కీర్తి నృత్యధామం నాట్య గురువులు బాలాజీ కుమార్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గం గం గణపతి, బ్రహ్మాంజలి, గోవిందరాసిట, భావములోన, భజమానస, లింగాష్టకం, జావళి, రామాయణం, నారాయణతే నమో నమో, ఝుమ్ ఝుమ్ తనన, శివతాండవం, గరుడ గమన, కృష్ణం కలయసఖి మొదలైన అంశాలను కళాకారులు వర్షిణి, వేద్య, రియన్షిక, అన్విత, కాశి, ఉత్పల, శ్రీహ, ఆద్య రెడ్డి, హిమన్షి, ఆశ్రిత, ద్రితి, నిహారిక, అనన్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నాట్య కళాకారిణి, సినిమా కథానాయిక లయ, పవన్ చౌదరి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## నేడు కాళోజీ కళాక్షేత్రంలో ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం ప్రారంభం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు “అరైవ్ అలైవ్” కార్యక్రమం సోమవారం ప్రారంభం కానుంది. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారద, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులు గా పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను డిసిపి సెంట్రల్ జోన్ ధార కవిత, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు నరసింహారావు, సత్యనారాయణ తదితర అధికారులు ఆదివారం ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన లక్ష్యంగా ఈ “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని వివిధ వర్గాల ప్రజలతో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు.

సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే

ఈ కార్యక్రమంలో సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు మరియు ఇతర వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన యూపీఎస్సీ ఎన్డీఏ, ఎన్ఏ, సిడిఎస్ పరీక్ష.

యూపీఎస్సీ ద్వారా నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ( ఎన్డీఏ ), నావల్ అకాడమీ (ఎన్ ఏ ), కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ ( సిడిఎస్ )-2026 పరీక్షలు జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్షలు నిర్వహించగా, పింగిలి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో కమాండ్ డిఫెన్స్ సర్వీస్ పరీక్ష జరిగింది. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో యూపిఎస్సి ద్వారా నిర్వహించిన పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును, ఏర్పాట్లను పరిశీలించారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించిన రెండు పరీక్ష కేంద్రాలలో 754 మంది అభ్యర్థులకు గాను మొదటి పరీక్షలో 517 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా మధ్యాహ్నం 2 నుండి 4:30వరకు నిర్వహించిన రెండో పేపర్ పరీక్షకు 471 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. పింగిలి కళాశాలలో ఉదయం 9 నుండి 11 గంటల వరకునిర్వహించిన సిడిఎస్ పరీక్ష ఫస్ట్ సెషన్ కు 209 మందికి గాను 84 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. మధ్యాహ్నం 12:30 నుండి 2:30 గంటల వరకు నిర్వహించిన రెండో సెషన్ పరీక్షకు 88 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. నాలుగు నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించిన మూడో సెషన్ పరీక్షకు 103 మంది అభ్యర్థులకు గాను 40 మంది పరీక్ష రాశారని అధికారులు వెల్లడించారు.

## పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన.

సమాజ సేవా స్ఫూర్తి, పర్యావరణ పట్ల విద్యార్థులు తమ బాధ్యతను చాటి చెప్పారు. గ్లెండేల్ అకాడమీ ఇంటరాక్ట్ క్లబ్ విద్యార్థులు, లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ రోటరీ క్లబ్ మార్గదర్శకత్వంలో నగరంలోని పీరం చెరువు పరిసరాల శుభ్రత కార్యక్రమంలో పాలుపంచుకొన్నారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో చెరుకు 150 మీటర్ల పరిధిలో విద్యార్థులు బృందాలుగా విడిపోయి శుభ్రం చేశారు. ప్లాస్టిక్ రాజు, కాగితం, చుట్టి, ఇతర రీసైకిల్ చేసే వర్గాలను వేరు చేసి శుభ్రపరిచారు. విద్యార్థులు శ్రమ ఫలితంగా సుమారు 120 కిలోల వ్యర్థాన్ని సేకరించినట్టు నిర్వాహకులు తెలిపారు. యువతలో పెరుగుతున్న పర్యావరణ అవగాహనకు ఈ కార్యక్రమం ప్రతీక నిలుస్తున్నదని వారు పేర్కొన్నారు.

## అమెరికా,ఇరాన్ శాంతి ప్రయత్నాల వైఫల్యం ప్రపంచానికి సంకేతాలు ఏమిటి...?

అమెరికా,ఇరాన్ సంబంధాలు గత నాలుగు దశాబ్దాలుగా సంక్షోభం, అనుమానం, వ్యూహాత్మక పోటీ అనే మూడు మూలస్థంభాలపై నిలిచాయి. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలు విఫలమవడం అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త అనిశ్చితికి దారి తీసింది. ఈ పరిణామంపై అంతర్జాతీయ మీడియా, మేధావులు, రాజకీయ విశ్లేషకులు విభిన్న కోణాల్లో స్పందిస్తున్నారు. ఈ విఫలత కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సమస్య మాత్రమే కాకుండా, ప్రపంచ శాంతి, ఆర్థిక వ్యవస్థ, భద్రతా వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపే అంశంగా మారింది.అమెరికా, ఇరాన్ మధ్య ప్రధాన విభేదం అణు కార్యక్రమం చుట్టూ తిరుగుతోంది. జాయింట్ కంప్రహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ (ఇరాన్ న్యూక్లియర్ ఒప్పందం 2015) ఒక పెద్ద మైలురాయి కాగా, డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 2018లో ఆ ఒప్పందం నుంచి తప్పుకోవడం వల్ల సంబంధాలు మళ్లీ ఉద్రిక్తమయ్యాయి. అంతర్జాతీయ మీడియా సంస్థలు, ముఖ్యంగా బీబీసీ న్యూస్, ది న్యూయార్క్ టైమ్స్ వంటి వేదికలు ఈ చర్యను “వ్యూహాత్మక తప్పిదం”గా విశ్లేషించాయి. వారి అభిప్రాయం ప్రకారం, అమెరికా ఒంటరితనానికి దారి తీస్తూ, ఇరాన్‌ను మరింత కఠిన వైఖరికి నెట్టింది. ప్రఖ్యాత మేధావి నోమ్ చోమ్స్కీ అభిప్రాయం ప్రకారం, అమెరికా విదేశాంగ విధానం తరచుగా శాంతి కంటే ఆధిపత్యాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఆయన విశ్లేషణలో, ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు సాధారణ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, ఇది అంతర్గత అస్థిరతను పెంచుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక గణాంకాల ప్రకారం, అమెరికా ఆంక్షల వల్ల ఇరాన్ జీడీపీ 20182020 మధ్య సుమారు 67 పర్సెంట్ వరకు క్షీణించింది.రాజకీయ విశ్లేషకులు ఈ విఫల శాంతి ప్రయత్నాలను “మిస్డ్ అపార్చునిటీ”గా చూస్తున్నారు. ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్ నివేదిక ప్రకారం, అమెరికాఇరాన్ మధ్య నమ్మకం లోపం ప్రధాన అడ్డంకిగా మారింది. ఇరాన్ భావన ప్రకారం, అమెరికా ఒప్పందాలను నిలబెట్టుకోదు; అమెరికా దృష్టిలో, ఇరాన్ ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీస్తుంది. ఈ పరస్పర అనుమానం చర్చల విఫలానికి కారణమైంది.మధ్యప్రాచ్య రాజకీయాలలో ఈ విఫలత ప్రభావం తీవ్రమైంది. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా వంటి దేశాలు ఇరాన్ ప్రభావాన్ని తగ్గించేందుకు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. అంతర్జాతీయ మీడియా విశ్లేషణలో, ఈ పరిణామం ప్రాంతీయ యుద్ధానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరికలు వ్యక్తమవుతున్నాయి.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు.





## మంత్రి పొన్నం ప్రభాకర్.

చిగురుమామిడిలో రైతులకు వ్యవసాయ పనిముట్లు.యంత్రాల పంపిణీ రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, గ్రామ గ్రామానా పెద్ద ఎత్తున ఈ పంటను సాగు చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ పంట పండించడం ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చని ఈ విషయంలో నేను గ్యారంటీ ఇస్తానని స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను మంత్రి రైతులకు పంపిణీ చేశారు. 24 మంది రైతులకు 40.80 లక్షల రూపాయల విలువైన అధునాతన వ్యవసాయ పనిముట్లను అందజేశారు. 15 రోటావేటర్లు, బెయిలర్లు, పవర్ స్ప్రేయర్లు, తదితర పరికరాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిన్న గ్రామంలో 50 ఎకరాలు పెద్ద గ్రామంలో 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని సూచించారు. పెద్ద ఎత్తున ఈ పంటను సాగు చేయడం వల్ల మంచి లాభాలు పొందవచ్చని అంతర పంటలు కూడా వేసుకోవచ్చని తెలిపారు. అత్యధికంగా ఈ పంటను సాగు చేసే గ్రామాలను మరింత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని చెప్పారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫ్యాక్టరీని ఇటీవల ప్రారంభించుకున్నామని అక్కడ కొనుగోలు చేపడతారని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అశ్వరావుపేట ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. వ్యవసాయ పనిముట్లు అవసరం ఉన్న రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారుల ద్వారా ప్రతిపాదనలు వచ్చిన వెంటనే అదనంగా పరికరాలు మంజూరు చేయించి రైతులకు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ తరుపున చాలా సంవత్సరాల తరువాత ప్రజా ప్రభుత్వంలో పనిముట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గడ్డి మోపులు కట్టే బేయిలర్లు ఎక్కువగా అవసరం ఉన్నాయని చెబుతున్నారు. వాటిని ఇప్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఎక్కడా ఇబ్బందులు లేవని చెప్పారు. తాను కూడా ఆయిల్ ఫామ్ పంటను చేసేందుకు వ్యవసాయ భూమిని చూస్తున్నానని తెలిపారు. అనుకూలంగా దొరుకుతే పంటను సాగు చేస్తానని పేర్కొన్నారు. 5 ఎకరాల పైన ఉన్న వారు ఆయిల్ ఫాం సాగు చేయాలనీ కోరారు. ఆయిల్ ఫాం సాగు వల ప్రకృతి ఇబ్బందులు, కోతుల సమస్యతో పాటు ఏ ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. దానిపై నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ విజిట్ చేయాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సాగునీటి కాలువల నిర్మాణానికి అందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఇటీవల గౌరవెల్లి ప్రాజెక్ట్ పై సమావేశం జరిగిందనీ. త్వరలోనే కాలువల పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పేమెంట్ ఇప్పిస్తామని అందరూ కాలువల నిర్మాణానికి అవసరమైన భూములు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. అదేవిధంగా కొత్తపెల్లి నుంచి హుస్నాబాద్ కు ఫోర్ లైన్ రోడ్ నిర్మాణ పనులకు అందరూ సహకరించాలని కోరారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం చేయకుండా వెంటవెంటనే అందిస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, ఆర్డీఓ కే మహేశ్వర్ సర్పంచ్ ఆకవరం భవానీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం స్థల పరిశీలన చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధునాతన సౌకర్యాల తో 4 ఎకరాల విస్తీర్ణంలో 1-12 తరగతి వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను చేయనున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థలాన్ని పరిశీలించిన ట్లు చెప్పారు. పాఠశాల ప్రాంగణం లోనే ప్రైమరీ, హైస్కూల్, జూనియర్ కాలేజీ ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థలానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థలంపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్లో విద్యను అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.



# వందేళ్ళ పానశాల

దువ్వూరి రామిరెడ్డి జీవితంలో 1925, 1926 సంవత్సరాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. 1925లో ఆయన భార్య శేషమ్మ మరణించింది. 1926లో ఏడాది బిడ్డ కుమ్ముదమ్మ మరణించింది. ఈ విషాద స్మృతుల నుంచి మరో మలుపుగా ఆయన 1926లో పర్షియన్ కవి ఉమర్ ఖయ్యాం 'రుబాయి'లను 'పానశాల'గా అనువదించారు. ఈ 'పానశాల' కావ్యాన్ని అనేకమంది పండితులు రాతప్రతి గానే చదివి ప్రశంసిచారు. తర్వాత 1928లో ఈ రచన ప్రథమంగా 'భారతి'లో ప్రచురితమైంది. వేనాడు రామచంద్రారెడ్డి నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ భూస్వామి, గొప్ప సాహిత్య పోషకులు. దువ్వూరి రామిరెడ్డి గారితో వారికి ఉన్న అనుబంధం తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. వేనాడు రామచంద్రారెడ్డి సాహిత్యం పట్ల ఎంతో మక్కువ కలిగిన వారు. ఆ రోజుల్లో నెల్లూరులో కవులకు, పండితులకు ఆయన ఇల్లు ఒక వేదికగా ఉండేది. కేవలం ఆర్థిక సహాయమే కాకుండా, కవులకు ప్రశాంతంగా రాసుకోవడానికి తగిన వసతులను కల్పించేవారు. దువ్వూరి రామిరెడ్డి పర్షియన్ కవి ఉమర్ ఖయ్యాం 'రుబాయిల'ను తెలుగులోకి అనువదించాలని సంకల్పించినప్పుడు, రామచంద్రారెడ్డి ఆయనను ఆహ్వానించి తన తోటలో అన్ని వసతులు కల్పించారు. నెల్లూరు శివార్లలో ఉన్న ఆ తోటలోని ప్రశాంత వాతావరణంలో కూర్చునే దువ్వూరి 'పానశాల' కావ్యాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. వేనాడు రామచంద్రారెడ్డి దువ్వూరి రామిరెడ్డికి కేవలం ఆశ్రయదాత మాత్రమే కాదు, వారిరువురూ అత్యంత సన్నిహిత మిత్రులు కూడా. దువ్వూరి ప్రతిభను గుర్తించి, రామచంద్రారెడ్డి ఆయనను నిరంతరం ప్రోత్సహించేవారు. తెలుగు సాహిత్యంలో ఒక గొప్ప కావ్యం పురుడు పోసుకోవడానికి కారణమైన వ్యక్తిగా, ఒక ఉత్తమ సంస్కారవంతుడైన సాహిత్య అభిమానిగా వేనాడు రామచంద్రారెడ్డి పేరు సాహితీ చరిత్రలో నిలిచిపోయింది. దువ్వూరి రామిరెడ్డి తన 'పానశాల' పీఠికలో లేదా సందర్భానుసారంగా రామచంద్రారెడ్డి తోటలో ఆ కావ్యం రూపుదిద్దుకున్న తీరును, వారి ఆతిథ్యాన్ని స్మరించుకోవడం విశేషం. ఉమర్ ఖయ్యాం 'రుబాయిత్'ను తెలుగులోకి అనేకమంది అనువదించినప్పటికీ, దువ్వూరి 'పానశాల' అత్యంత ఆదరణ పొందింది. 'పానశాల' కావ్యం తెలుగు సాహిత్య లోకంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఇందులోని భావాలు, వర్ణనలు పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఉమర్ ఖయ్యాం పన్నెండవ శతాబ్దంలో రాసిన 'రుబాయత్' (నాలుగు లైన్ల పద్యాలు) ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందాయి. ఎడ్వర్డ్ ఫిట్జ్‌గెరాల్డ్ వాటిని ఇంగ్లీష్‌లోకి అనువదించాక ఇవి ప్రపంచవ్యాప్తమయ్యాయి. తెలుగులో కూడా చాలామంది వీటిని అనువదించారు. అయితే, రామిరెడ్డి కేవలం అనువాదంగా కాకుండా, తెలుగుదనంతో కూడిన ఒక స్వతంత్ర కావ్యంగా దీనిని తీర్చిదిద్దాలనుకున్నారు. చాలామంది ఇంగ్లీష్ అనువాదాల ఆధారంగా పానశాలను రాస్తే, రామిరెడ్డి మాత్రం మూలాన్ని అర్థం చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. ఇందుకోసం ఆయన పడ్డ శ్రమ సామాన్యమైనది కాదు: మూలంలోని భావాన్ని పట్టుకోవడం కోసం ఆయన ప్రత్యేకంగా పారశీక భాషను నేర్చుకున్నారు. ఫిట్జ్‌గెరాల్డ్ అనువాదాన్ని, ఉమర్ ఖయ్యాం మూల ప్రతుల్ని దగ్గర పెట్టుకుని ఏళ్ళ తరబడి అధ్యయనం చేశారు. ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా శ్రమించారు. పారశీక 'రుబాయీ'లకు సమానమైన భావాన్ని పండించడానికి తెలుగులో 'మత్తకోకిల' వృత్తాన్ని ఎంచుకున్నారు రామిరెడ్డి. ఆ నడకలో ఒక రకమైన తూగు, మత్తు ఉంటుంది. 'మధువు', 'పానశాల' వంటి పదాలను కేవలం మద్యంగా కాకుండా, వేదాంతపరమైన అర్థంతో అన్వయించడానికి ఆయన ఎంతో మేధామథనం చేశారు. నెల్లూరులో తన తోటలో కూర్చుని, ప్రకృతిని గమనిస్తూ ఒక్కో పద్యాన్ని ఆణిముత్యంలా చెక్కారు. పానశాల కేవలం తాగుబోతుల కోసం రాసింది కాదు. అది జీవితం అశాశ్వతత్వాన్ని, వర్తమాన క్షణాన్ని అనుభవించాలనే సందేశాన్ని ఇస్తుంది. "గడచినది గడచినది; రానున్నదెయ్యదో.. ఉన్నదీ క్షణమొక్కటే!" అనే లోతైన తాత్వికతను రామిరెడ్డి అత్యంత సరళంగా, సుమధురంగా అందించారు. పారశీక పరిమళాలను తెలుగు తోటలోకి తెచ్చి, మన సంస్కృతికి అద్దేలా రామిరెడ్డి చేసిన కృషి తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అందుకే ఆయన్ని 'కవికోకిల' అని పిలుచుకోవడం సార్థకమైంది. సరిగ్గా ఈ ఏడాదితో వందేళ్లు పూర్తి చేసుకున్న పాఠశాల ఇప్పటికి 21 సార్లు ముద్రణ జరిగి తెలుగు సాహిత్యంలో మకుటం లేని కావ్యంగా స్థిర నివాసం ఏర్పరచుకుంది. పానశాల గేయాలను ఘంటసాల కూడా ఆలపించడం, రికార్డుల రూపంలో రావడంతో మరింత ప్రజాదరణ పొంది, సామాన్య ప్రజలకు చేరువై చిరస్థాయిగా నిలిచిపోయిందనటం ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

"ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ" అని చలం 1940లో అన్నారు. "బాధలే నా కాస్త బంధు వర్గంబు


బీదతనంబే నా ప్రియమైన హక్కు లోకహితంబు నాలోచించు పనియే కఠినంబు విధి... దైవ ఘటితంబు నదియు" అని 1935 లోనే దువ్వూరు రామిరెడ్డి అన్నారు. నిజమైన కవి లక్షణం ఇదే. అందుకే ఆయన 'పానశాల' కీర్తి సాహితీ సీమలో శాశ్వత స్థానాన్ని చూరగొంది

# సహస్ర కలశాభిషేకం అంటే ఏమిటి...?

సహస్రకలశాభిషేకం అనేది తిరుమలలో ప్రతి బుధవారం ఉదయం జరిగే ఒక అత్యంత పవిత్రమైన సేవ. ఇది బంగారు వాకిలి ముందు ఉన్న ఘంటామండపంలో నిర్వహించబడుతుంది. "సహస్ర" అంటే వెయ్యి, "కలశం" అంటే పాత్ర అంటే 1008 కలశాలతో స్వామివారికి అభిషేకం చేయడం. ఈ సేవలో ప్రధానంగా భోగశ్రీనివాస స్వామిని గర్భగుడి నుండి బయటకు తీసుకొచ్చి ఒక వేదికపై తూర్పు ముఖంగా ఉంచుతారు. అదే సమయంలో మలయప్ప స్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా మరో వేదికపై ఉంచబడతారు. విష్వక్సేనుడు (శ్రీవారి సేనాధిపతి) వారికి ఎదురుగా ఉంచబడతాడు. ఇలా మూడు మూర్తులు ఒక అర్ధవృత్తాకారంలో దర్శనమిస్తాయి. ఇంకా ఒక వైపు 1008 వెండి కలశాలను వరుసగా అమర్చి వాటిలో పవిత్ర జలాన్ని నింపుతారు. ఈ జలంలో సుగంధ ద్రవ్యాలు కలిపి మంత్రాలతో పవిత్రం చేస్తారు. మామిడాకులు ఉంచి, వస్త్రంతో కప్పి ఆవాహన చేస్తారు. ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం ఉంది: భోగశ్రీనివాసునికి చేసే అభిషేకం గర్భగుడిలోని మూలవిరాట్ స్వామికి ఎలా చేరుతుంది? దీనికి "అనుసంధాన తోరణం" అనే పట్టు దారాన్ని ఉపయోగిస్తారు. ఈ దారం భోగశ్రీనివాసుని మరియు మూలమూర్తిని కలుపుతుంది. అందువల్ల అభిషేక సమయంలో కలశాలలోని పవిత్ర శక్తి ఆ దారంతో మూలవిరాట్‌కు చేరుతుందని విశ్వాసం. సేవ ప్రారంభంలో స్థల శుద్ధి, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం జరుగుతాయి. తరువాత హోమం చేసి, పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు వంటి పంచామృతాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. ప్రతి దశలో స్వచ్ఛమైన నీటితో శుద్ధి చేస్తారు. కొబ్బరి నీటితో కూడా అభిషేకం జరుగుతుంది. చివరగా "సహస్రధార" అనే వెయ్యి రంధ్రాలున్న వెండి పాత్ర ద్వారా నీటిని జల్లుతూ అభిషేకం చేస్తారు. ఇది జడివానలా కనిపించి ఎంతో అద్భుతంగా ఉంటుంది. సేవ ముగిసిన తరువాత ఆ అభిషేక జలాన్ని భక్తులపై ప్రోక్షిస్తారు. ఈ సేవను దర్శించిన వారికి తేజస్సు, జ్ఞానం, శాంతి, పుణ్యం లభిస్తాయని నమ్మకం.

# ఎల్లుండి వరల్డ్ క్వాంటం డే...

# ఏపీలో నవశకం ప్రారంభం



భారత క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుడుతోంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 14న ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో రెండు కీలక క్వాంటం టెస్ట్ బెడ్లను ప్రారంభించనున్నారు. గన్నవరంలోని మేధా టవర్స్, రాజధానిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్‌లలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ చరిత్రాత్మక ఘట్టంతో, దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుంది. అమరావతి క్వాంటం వ్యాలీలో భాగంగా వస్తున్న ఈ కేంద్రాలతో రాష్ట్రంలో నూతన సాంకేతిక శకానికి నాంది పడనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 1ఎస్, 1క్యూ పేర్లతో రెండు వేర్వేరు క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీలను ఆవిష్కరించనున్నారు. ఈ కేంద్రాల ద్వారా క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి, సర్టిఫై చేసే అత్యంత కీలకమైన సామర్థ్యం అమరావతి క్వాంటం వ్యాలీకి లభిస్తుంది. మేధాటవర్స్‌లో క్యూబిటెక్ సంస్థ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మరో కేంద్రం ఏర్పాటవుతోంది. మైనస్ 273 డిగ్రీల సెంటీగ్రేడ్ అతిశీతల ఉష్ణోగ్రతలో పనిచేసే ఈ మినీ క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్లు, క్వాంటం ఉపకరణాల తయారీ, పరిశోధనలలో కీలకం కానున్నాయి. ముఖ్యంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీని 'ఓపెన్ యాక్సెస్' పద్ధతిలో అందుబాటులో ఉంచుతారు. దీనివల్ల క్వాంటం ఉపకరణాలు తయారు చేసే కంపెనీలు, పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు ఇది ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ రెండు క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలలో పూర్తిగా స్వదేశంలో తయారైన ఉపకరణాలనే వినియోగించడం విశేషం. మేధా టవర్స్‌లో క్యూబిటెక్ సంస్థ '1క్యూ' పేరుతో టెస్ట్ బెడ్‌ను ఏర్పాటు చేయగా, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో '1ఎస్' పేరుతో సూపర్ కండక్టింగ్ టెక్నాలజీతో మరో టెస్ట్ బెడ్‌ను నిర్మించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), డీఆర్డీవో వంటి దేశంలోని అగ్రశ్రేణి సంస్థలు పూర్తి సహకారం అందించాయి. ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ అధికారులు, ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగంలో పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు హాజరుకానున్నారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి సుమారు 1.5 లక్షల మంది విద్యార్థులు వర్చువల్‌గా ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది రాష్ట్ర యువతలో సాంకేతిక విద్య పట్ల ఆసక్తిని మరింత పెంచుతుందని భావిస్తున్నారు.

# భాషలో అసమానతను ఎలా సరిచేద్దాం?

భాష అనేది కేవలం భావ వినిమయ సాధనం మాత్రమే కాదు, అది ఒక సమాజపు సంస్కృతికి, విలువలకు అద్దం పడుతుంది. అలాంటి మన తెలుగు భాషలో పరిపూర్ణ విలువలు ఉన్నాయా?

**భాషలో అసమానతను ఎలా సరిచేద్దాం?** భాష అనేది కేవలం భావ వినిమయ సాధనం మాత్రమే కాదు, అది ఒక సమాజపు సంస్కృతికి, విలువలకు అద్దం పడుతుంది. అలాంటి మన తెలుగు భాషలో పరిపూర్ణ విలువలు ఉన్నాయా? ఎందరో దేశ విదేశీ భాషా పండితులు మెచ్చిన భాష మన తెలుగు. తెలుగు పదాల నుంచి వచ్చే శబ్దం సంగీతం లాగా ఉంటుందని అనేకమంది అన్యులు పొగిడిన భాష మనది. అలాంటి మన భాషలో ఒక దోషం వేల ఏళ్లుగా కొనసాగుతున్నది. వ్యాకరణంలోనే పొందుపరచబడ్డ 'లింగ వివక్ష' నేటి ఆధునిక ప్రజాస్వామ్య విలువలకు పూర్తి భిన్నమైనది. ఎందరో మెచ్చిన భాషకు అపకీర్తి మిగిల్చేదిగా ఉన్న ఈ వివక్షను ఇప్పటికైనా రూపుమాపాల్సిన బాధ్యత మనపై ఉంది. అసలు ఆ వివక్ష ఏమిటి? నామాలు, సర్వనామాలు, వాటితో కూడిన సమాపక క్రియల్లోని అక్షరాలను చూస్తే అది స్పష్టమవుతుంది. రాముడు వచ్చాడు సీత వచ్చింది. అతడు వచ్చాడు ఆమె వచ్చింది. వాడు వచ్చాడు అది వచ్చింది. వాడిని పొగిడారు దానిని పొగిడారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, పురుషుడికి తప్ప మిగిలిన అన్నిటికీ ఒకే సర్వనామం, ఒకే సమాపక క్రియను వాడటం. కుక్క వచ్చింది దానికి అన్నం పెట్టండి. బల్ల పడింది దానిని లేపండి. కవిత అచ్చయింది దానిని చదవండి. వాచీలో సమయం మారింది దానిని సరి చేయండి. దగ్గు వచ్చింది దానికి మందేయండి... ఈ ఉదాహరణలన్నింటిలో స్త్రీకి, జంతువుకు, వస్తువుకు, కళకు, కాలానికి, రోగానికి.. అన్నిటికీ 'అది/దాని' అనే సర్వనామం, 'ది' అనే సమాపక క్రియే ఉండటం మన తెలుగు భాషలోని గొప్ప లోపం. ఇది వేల ఏళ్ల నాడే భాషలో జొప్పించబడిన భూస్వామ్యపురుషాధిక్య కోణం. వాస్తవంగా కర్తను, కర్మను బట్టి చివరన వచ్చే క్రియల ద్వారా ఆయా లింగ భేదాలు తెలియాలి. కానీ తెలుగులో ఒక్క పురుషుడికి మాత్రమే ప్రత్యేక క్రియావాచకం ఉంది. అన్నింటికంటే అన్యాయం స్త్రీని వస్తువులతో, జంతువులతో జమ కట్టేయడం. వ్యాకరణ పరంగా చూస్తే వాడుఅది, అతడుఆమె, ఆయనఆవిడ అని ఉన్నా, 'అది' అనే సర్వనామాన్ని, 'వచ్చింది' అనే క్రియను స్త్రీకీ, జంతువుకూ, వస్తువుకూ కలిపి వాడటం అవమానకరం. వాడికి దెబ్బ తగిలింది (పురుషుడికి), దానికి దెబ్బ తగిలింది (స్త్రీకి), దానికి దెబ్బ తగిలింది (జంతువుకు). వాడిని కొట్టారు (అతడిని), దానిని కొట్టారు (ఆమెని), దానిని కొట్టారు (కుక్కని).. ఇలా! భాషాశాస్త్రపరంగా గౌరవంగా పిలిచే వాటిని మహద్వాచకాలు (మహత్తులు) అనీ, అగౌరవంగా పిలిచే వాటిని అమహద్వాచకాలు (అమహత్తులు) అనీ అంటారు. తెలుగులో పురుషులు/ దేవతలు మాత్రమే 'మహత్తులు' (సుపీరియర్), స్త్రీలు, జంతువులు, వస్తువులు 'అమహత్తులు' (ఇన్‌ఫీరియర్). స్త్రీలను అమహద్వాచకంగా చేర్చి, 'తిర్యక్కుల' (జంతువుల)తో సమానంగా 'వచ్చింది, పోయింది' అని సంబోధించడం ప్రాచీన పురుషస్వామ్య సమాజపు ఛాయలే. ఇది నేటి కాలానికి అప్రజాస్వామికం. ప్రపంచవ్యాప్తంగా అన్యభాషీయులు కూడా ఇది భాషాశాస్త్రపరంగా ఎత్తిచూపే విషయమే. మన పక్కనున్న ద్రవిడ భాషల్లో, ఉత్తరాది భాషల్లో స్త్రీకి ఉన్న క్రియా స్థానాన్ని పరిశీలిస్తే తెలుగులోని లోపం అర్థమవుతుంది. తమిళంలో స్త్రీని 'అమహత్తు'లో చేర్చలేదు. అక్కడ 'అవళ్ వందాల్' (ఆమె వచ్చింది) అని స్త్రీకి ప్రత్యేకమైన 'అల్' ప్రత్యయం ఉంది. జంతువు/వస్తువుకు 'అదు వందదు' (అది వచ్చింది) అని 'దు' వాడతారు. మలయాళంలో 'వన్ను' (వచ్చారు) అని అందరికీ సమానంగా వాడినా, సంబోధనలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉంటుంది. కన్నడలో పురుషుడికి 'బందను', స్త్రీకి 'బందలు' అని 'లు' ప్రత్యయం ఉండగా, జంతువుకు 'బంతు' అని స్పష్టమైన తేడా ఉంది. బెంగాలీలో అందరికీ ఒకే క్రియ ఉండటం వల్ల వివక్షే లేదు. హిందీలో వస్తువులకు లింగం ఉన్నా, స్త్రీకి 'వహ్ ఆయీ' అని ఇచ్చే గౌరవం వినడానికి అమహత్తుగా అనిపించదు. ఇక సంస్కృతంలో మూడు లింగాలు శాస్త్రీయంగా ఉంటాయి. అక్కడ క్రియ లింగం మీద కాక వచనం, పురుష మీద ఆధారపడుతుంది. 'రామః గచ్ఛతి', 'సీతా గచ్ఛతి' అని రెండింటికీ సమాన క్రియే ఉంటుంది. కానీ సర్వనామాల్లో 'సః' (వాడు), 'సా' (ఆమె), 'తత్' (అది) అని అత్యంత స్పష్టత ఉంటుంది. ఇటు మాతృక అయిన ద్రవిడ భాషల్లో లేనిది, అటు ప్రభావితం చేసిన సంస్కృతంలో లేనిది, తెలుగులో ఈ వివక్ష ఎలా ప్రవేశించింది? తెలుగులోనూ పూర్వం "ఆమె వచ్చింది" కంటే "ఆమె వచ్చెను" అనే మధ్యస్థ రూపాలు ఉండేవి. కానీ వాడుక భాషలో "వచ్చింది" అనేదే స్థిరపడిపోయింది. మన తెలుగు వ్యాకరణకర్తలు సంస్కృతాన్ని అనుసరించామని చెబుతూనే, స్త్రీల విషయంలో ఆ భాషలోని ఆ విశిష్టతను ఎందుకు విస్మరించారు? తెలుగు, గోండి వంటి 'మధ్య ద్రవిడ' భాషలు పరిణామం చెందే క్రమంలో జరిగిన 'జెండర్ న్యూట్రలైజేషన్' అనే సాంకేతిక పొరపాటు లింగవివక్షకు దారి తీసింది. "స్త్రీ శూద్రౌ నాధీయతావు" వంటి సూత్రాలు స్త్రీని విజ్ఞానానికి, గుర్తింపుకు దూరం చేశాయి. ఆ భావజాలమే వ్యాకరణంలో 'అమహత్తు' వర్గీకరణకు పునాది వేసింది. అంటే నన్నయ కాలంనాటికి వారసత్వంగా వచ్చిన రాచరిక పురుషస్వామ్య ధోరణులు స్త్రీని 'నపుంసక' వర్గంతో సమానంగా అమహత్తులో పడేశాయి. ఇప్పటికైనా ఈ దోషాన్ని సవరించాలి. మన భాషలో స్థిరపడిపోయిన స్త్రీ వివక్షను రూపుమాపాలి. ఆంగ్లంలో సైతం 'జెండర్ న్యూట్రల్' పదాల వాడకం పెరిగింది. ఉదాహరణకు: చైర్మన్ స్థానంలో చైర్‌పర్సన్ అని, మేన్ పవర్ స్థానంలో వర్క్ ఫోర్స్ అని, ఫైర్‌మేన్ స్థానంలో ఫైర్ ఫైటర్ అని, మేన్ కైండ్‌ని హ్యూమన్ అనీ మార్పులు జరుగుతున్నాయి. దీనిని సరిచేయడానికి మూడు మార్గాలున్నాయి. మొదటి మార్గం గౌరవ వాచకాలను సాధారణీకరించడం. అంటే స్త్రీలను ఎప్పుడూ బహువచనంతో 'ఆమె వచ్చారు' అని సంబోధించడం. అయితే చిన్న వాళ్ల గురించి చెప్పేప్పుడు ఇబ్బంది ఉంటుందేమో! ఇక రెండో మార్గం 'ఉభయలింగ' సంబోధన (జెండర్ న్యూట్రల్). తమిళం లేదా ఇంగ్లీష్ తరహాలో, లింగ భేదం లేకుండా అందరికీ ఒకే క్రియా పదాన్ని బహువచనం వాడటం. ఆయన వచ్చారు ఆమె వచ్చారు... ఇలా! ఇక మూడో మార్గం, పురుషులకు 'డు' (వచ్చాడు) ఉన్నట్లే, స్త్రీలకు 'ది' (వచ్చింది) ని ఖాయం చేసి, జంతువులకు, వస్తువులకు 'బి' అనే ప్రత్యేక ప్రత్యయాన్ని వాడటం. (టతడధలలోని 'డు' పురుషులకు, తథదధలలోని 'ది' స్త్రీలకు, పఫబభలలోని 'బి' వస్తువులకు, జంతువులకు వాడటం). ఉదాహరణకు: అతడు వచ్చాడు, ఆమె వచ్చింది, పిల్లి వచ్చింబి, బల్ల పడింబి. అలాగే బానికి (పిల్లికి) అన్నం పెట్టండి. బానిని (పుస్తకాన్ని) అరలో సర్దండి... ఇలాగ. ఈ 'బ'కార ప్రయోగం ద్వారా సంస్కృతంలోని 'తత్' (అది) వంటి ప్రత్యేక వర్గాన్ని సృష్టించి, సంస్కృత స్థాయి స్పష్టతను సాధించవచ్చు. ఈ ప్రయోగం మొదట్లో కొత్తగా ఉన్నా, నవ్వు వచ్చినా.. స్త్రీలకు, జంతువులకు, వస్తువులకు మధ్య భాషాపరమైన వర్గీకరణ సౌలభ్యం, స్పష్టత పెరుగుతాయి. ముఖ్యంగా అసమానత పోతుంది. అయితే అలవాటయ్యే వరకు ఆచరణాత్మకంగా ఒక తరంపాటు దీనిపై అవగాహన కల్పించాలి. ముఖ్యంగా రాస్తూ పోతే.. చదివేవాళ్లు కూడా క్రమంగా అలవాటు చేసుకుంటారు. గ్రాంథికం నుంచి వ్యవహారిక భాష ఎలా పరిణామం చెందిందో మనకు తెలుసు. ఈ అర్ధ శతాబ్ద కాలంలోనే పత్రికలు, పాఠ్య పుస్తకాలలో సైతం ఎన్నో క్రియలు మారుతూ వచ్చాయి. పాఠ్య పుస్తకాలలో, "చేయవలయును" అని ఉండేది.

తర్వాత "చేయవలెను", "చేయవలె", "చేయాలి"గా మారింది. జంతువులు, వస్తువులకు ప్రత్యేకించే ఈ మార్పు కేవలం అక్షరం మార్పు కాదు, వేల ఏళ్ల చారిత్రక పొరపాటును సరిదిద్దే ప్రయత్నం. ఈ మార్పుతో స్త్రీకి గౌరవంలభించడంతోపాటు, మన భాష మరింత ఉన్నతం అవుతుంది.

# రేపు మహారాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో ఆశా భోంస్లే అంత్యక్రియలు

ప్రముఖ నేపథ్య గాయని, గానకోకిల ఆశా భోస్లే (92) కన్నుమూయడంతో భారతీయ సినీ పరిశ్రమ విషాదంలో మునిగిపోయింది. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఆమె తుదిశ్వాస విడిచారు. రేపు (ఏప్రిల్ 13) ఆమె అంత్యక్రియలను ముంబైలో పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు మహారాష్ట్ర మంత్రి అశీష్ షెలార్ ప్రకటించారు. ఆశా భోస్లే మరణంతో ఒక శకం ముగిసిందని, ఆమె సంగీతం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు ఆనందాన్ని పంచిందని ఆయన అన్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు లోయర్ పారెల్‌లోని ఆమె నివాసంలో అభిమానులు, ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచుతారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు శివాజీ పార్క్ శ్మశానవాటికలో అంతిమ సంస్కారాలు జరుగుతాయని షెలార్ తెలిపారు. తీవ్రమైన ఆయాసం, ఛాతీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమెను శనివారం సాయంత్రం ఆసుపత్రిలో చేర్పించారు. బహుళ అవయవాలు విఫలం (మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్) కావడంతో ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. 1933లో జన్మించిన ఆశా భోస్లే, కొన్ని దశాబ్దాల పాటు తన అద్భుతమైన గానంతో భారతీయ సంగీత ప్రపంచాన్ని ఏలారు. వేల సంఖ్యలో పాటలు పాడి, శాస్త్రీయ సంగీతం నుంచి పాప్ వరకు అన్ని ప్రక్రియల్లో తనదైన ముద్ర వేశారు. ఆమె మృతి పట్ల దేశవ్యాప్తంగా సంగీత, సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



# లాయర్ హరిప్రసాద్ హత్య కేసును ఛేదించిన పల్నాడు పోలీసులు... నిందితుల అరెస్ట్

పల్నాడు జిల్లాలో సంచలనం సృష్టించిన యువ న్యాయవాది శ్రీరామ హరిప్రసాద్ హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ హత్యకు పాల్పడింది మరెవరో కాదు, మృతుడి తోడల్లుడు, నరసరావుపేటలో పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వెంకట కోటయ్య అని తేల్చారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు నిర్ధారించి, అతడిని, మరో నిందితుడిని అరెస్టు చేశారు. రక్షించాల్సిన పోలీసు సిబ్బందే ఈ హత్యలో ప్రధాన నిందితుడిగా తేలడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే, ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన శ్రీరామ హరిప్రసాద్ (37) ఒంగోలులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. గత శుక్రవారం (ఏప్రిల్ 10) తెల్లవారుజామున చిలకలూరిపేట మండలం యడవల్లి సమీపంలో ఆయన మృతదేహం లభ్యమైంది. ఆయన స్కూటీ మృతదేహంపై పడి ఉండటంతో, తొలుత ఇది రోడ్డు ప్రమాదంగా అందరూ భావించారు. అయితే, ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు అనుమానాలు తలెత్తాయి. మృతుడి తల వెనుక భాగంలో బలమైన గాయం ఉండటంతో ఇది ప్రమాదం కాదని, హత్యేనని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. లోతుగా దర్యాప్తు చేపట్టగా, హత్యకు ముందు నిందితులు మద్యం కొనుగోలు చేసినప్పుడు జరిపిన ఒక ఫోన్‌పే లావాదేవీ కీలక ఆధారంగా మారింది. ఈ ట్రాన్సాక్షన్ ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించారు.

మృతుడు హరిప్రసాద్ భార్య, నిందితుడు కానిస్టేబుల్ వెంకట కోటయ్య భార్య అక్కాచెల్లెళ్ల కూతుళ్లు. హరిప్రసాద్ తరచూ మద్యం తాగి తనను వేధిస్తున్నాడని నాగజ్యోతి తన సోదరి భర్త వెంకట కోటయ్యతో చెప్పుకుని బాధపడేది. తన మరదలి కష్టాలు చూడలేక, హరిప్రసాద్‌ను అడ్డు తొలగించాలని కానిస్టేబుల్ కోటయ్య నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం తన స్నేహితుడైన శ్రీనివాసరావుతో కలిసి పక్కా ప్రణాళిక రచించాడు. గురువారం రాత్రి 'పార్టీ చేసుకుందాం రా' అని నమ్మించి హరిప్రసాద్‌ను నరసరావుపేటకు పిలిపించారు. కోటప్పకొండ రోడ్డులోని ఓ హోటల్‌లో ముగ్గురూ కలిసి అర్ధరాత్రి వరకు మద్యం సేవించారు. హరిప్రసాద్‌కు పూర్తిగా మత్తు ఎక్కాక, యడవల్లి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ బండరాయితో తలపై బలంగా మోది దారుణంగా హత్య చేశారు. అనంతరం దీన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంపై స్కూటీని పడేశారు.

EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD - 500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD -500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO: 8985586689, EMAIL: suryavelugutelanganadesk@gmail.com, Web SITE: www.suryavelugu.com